ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H/VJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones : 74212, 74343

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా	పోస్టుద్వారా
	టు పై	టు పై
ఒక నెలకు	5-40	6-00
మూడు నెలలకు	16-20	18-00
ఆరు నెలలకు	31-40	35-00
సంవత్సరానికి	62-80	70-00

సర్క్యులేషన్ మేనేజర్,
'ఆంధ్రజ్యోతి' పో. బా. నెం.712 — విజయవాడ-10.

సంపుటి 14
సంచిక 233

విజయవాడ, ఫిబ్రవరి 26, 1974 మంగళవారం

4 పేజీలు
18 పైసలు

సంపూర్ణ ఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు, శుక్ల నష్టమునకు, శీఘ్ర స్కలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును

పెండ్లిముందు-పెండ్లితర్వాతసంప్రదించండి

డా॥ రాయ్ సుప్త రోగముల నివారణ నిపుణులు.

గాంధీనగరం-అలంకార్ టాకీస్ ఎదుట-విజయవాడ-3 ఫోన్ : 74658

సంప్రతించువేళలు : ఉ॥ 8 నుండి రాత్రి 9-30 వరకు
| ఆదివారం ఆస్పత్రి పనిచేయును

"పి. ఎల్. 480 పద్ధతిలో తిండిగింజలు దిగుమతిచేసుకొనే ప్రశ్న లేదు"

లోకసభలో వ్యవసాయమంత్రి శ్రీ షిండే ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25—

పి. ఎల్. 480 పద్ధతిలో రాయితీ షరతులపై అమెరికా నుంచి గోధుమలు దిగుమతి చేసుకోడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్న దన్న ఆరోపణలను వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోకసభలో ఖండించారు.

ఎంత మొత్తం ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకొనాలి అన్న దానిపై అది విన్నయాడికి వచ్చిన తరువాత డోనియెట్ యూనియన్‌తో సహా ఏ దేశంనుంచి అయినా ఆహార ధాన్యాల దిగుమతికి గల వివిధ అవకాశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఆయన చెప్పారు.

ఖరీఫ్ పంట రాని ఎంత ఉత్పత్తి అంచనాలు ఎ మేరకు సేకరణ సాధ్యమో అంచనాలు అందిన తరువాత ఎంత మొత్తం ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలో నిర్ణయించడం జరిగగలదని ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ మధుదండవతే అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ షిండే చెప్పారు.

గత 18 నెలలలో సుమారు 65 లక్షల టన్నులు దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాని. వాస్తవానికి 41 లక్షల టన్నులమాత్రం కొనుగోలు చేసిం దని శ్రీ షిండే తెలియజేశారు. డోనియెట్ యూనియన్ సన్నముచేస్తానని హామీ యిచ్చిన 20 లక్షల టన్నులలో కొంతభాగం భారత దేశానికి చేరిందని కూడా ఆయన తెలియజేశారు.

గత కొద్ది నెలలుగా దేశవారీ గోధుమ దిగుమతులు ఆరు లక్షల టన్నులవరకు వున్నాయని ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం ఎంత మొత్తం ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకుంటారని ఖరచుగా అడిగినప్రశ్నలకు సమాధానంచెబుతూ, ఇంతవరకు ఖచ్చితంగా ఒక నిర్ణయం తీసుకోలేదని శ్రీ షిండే తెలియజేశారు. అప్పుడప్పుడు పరిస్థితిని ప్రభుత్వం సమీక్షిస్తున్నదని ఆయన అన్నారు.

ఎగుమతులవల్ల వచ్చే విదేశీ ద్రవ్యంలో 80 శాతం పెట్రోలు దిగుమతులకు చెల్లించవలసివచ్చినందువల్ల ఆహార ధాన్యాల దిగుమతులకు విదేశీద్రవ్యం వుండదని ఎకనామిక్ సంపాం. ఆర్థిక మంత్రిత్వశాఖ అభిప్రాయాలు వెలిబుచ్చినప్పుడు వార్తలు ఆయన ఖండించారు.

గత 18 నెలలలో గోధుమల ధరలు దాదాపు మూడురెట్లు పెరిగాయని, 18 నెలల క్రితం టన్ను 500 రూపాయలు ధర పలుకగా ఇప్పుడు 1,15 నుంచి 220 రూపాయల మధ్య ధరలు వున్నాయని మంత్రి చెప్పారు.

గోధుమ సేకరణ ధరలు నిర్ణయించే విషయం ఎరిశీలించడానికి ముఖ్యమంత్రుల సమావేశం మార్చి 15 16 తేదీలలో జరుగుతుందని శ్రీ షిండే తెలియజేశారు.

ఖరీఫ్ పంట దిగుమతి సేకరణ సంతృప్తికరంగా లేదని శ్రీ షిండే అంగీకరించారు ఇప్పటికి 28 లక్షల టన్నుల బియ్యం సేకరించారు.

అనేక రాష్ట్రాలలో ఆహారధాన్యాల సేకరణ తగ్గడానికి, సేకరణ ధరలు, మార్కెట్ ధరలకుమధ్య పెద్ద వ్యత్యాసం వుండడంలో సహా అనేక అంశాలు కారణమని మంత్రి చెప్పారు.

వ్యవసాయ సరుకుల ధరల నిర్ణయం, సంఘం పరిధిలోని వ్యవస్థా గోధుమ సేకరణ ధరలను ముఖ్యమంత్రులు నిర్ణయిస్తారని శ్రీ షిండే చెప్పారు అ సంఘం నివేదిక ఈ వారంలో అందుతుందని తాను భావిస్తున్నారు

ఆహార ధాన్యాల సేకరణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలకే సంబంధించి నవిషయం అనుకుంటూనే వుందని, లేవీ ఉత్పత్తులు గిట్టగా ఆమోదకరమైనవి, మిల్లు యజమానులపైన, వ్యాపారులపైన, ఉత్పత్తి దారులపైన ఆంక్షలు విధించడంతోసహా అనేక చర్యలు తీసుకొన్నట్లు మంత్రి వివరించారు.

స్పెయిన్‌కు చెందిన ప్రిన్స్ డాన్ యువాన్ కార్లస్, ప్రిన్సెస్ డోనా సోఫియా అయిదు రోజుల పర్యటనకు న్యూఢిల్లీ వచ్చిన సందర్భంలో ఉపరాష్ట్రపతి శ్రీ జి. ఎస్. పాఠక్ ప్రభృతులు స్వాగత మిచ్చినప్పటి చిత్రం

ధరలలో పెరుగుదల నిరోధానికై, ఆహార ధాన్యాల అధికోత్పత్తికి కృషి

రాబోయే సంవత్సరం దేశానికి "మరింత గడ్డుకాలం" కాగలదని

కేంద్రం వార్షిక నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25—1974—75వ సంవత్సరం కూడా దేశీయ ఆర్థిక వ్యవస్థకు 'మరింత గడ్డుకాలం' కాగలదని నేడు ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ పార్లమెంటుకు సమర్పించిన బడ్జెటు పూర్వపు ఆర్థిక సర్వేక్షణ వివరిక హెచ్చరిస్తోంది.

మొత్తం 107 పేజీలలో కూడిన ఈ నివేదిక ఆర్థిక ఎరిస్థితి మొత్తం మీద నిరాశాజనకంగా వున్నట్టు తెల్పుతున్నది.

రానున్న సంవత్సరంలో ఆర్థిక కృషి ఏ విధంగా వుండగలదన్న విషయాన్ని ఈ నివేదిక ప్రస్తావించలేదు. కాని, మన ఆర్థిక వ్యవస్థ క్లిష్టమైన ఎరిస్థితులను ఎదుర్కొనవలసివుంటుందన్న విషయం స్పష్టం చేస్తూనే ఈ నివేదిక ఎత్తిచూపింది.

ఈ త్రీవ్రమైన సమస్యలను ఎదుర్కొనడానికి జరుగుతున్న కృషి ప్రధానం మన ఆర్థిక వ్యవస్థపై తన్నుక ప్రభావాలుచూపగలదని. 1974-75 వ సంవత్సరంలోనేకాక. మొత్తం అయిదవ ప్రణాళికా కాలంలోనే మనమీద పెట్టిన కార్యక్రమాలు సవరణ కావడం ఈ కృషిపై ఆధారపడి వుంటుందని ఈ నివేదిక స్పష్టంచేస్తున్నది.

ప్రధాన్యోల్పణం నిరోధం

1974—75 ఆర్థిక కార్యక్రమ లక్ష్యాలలో ప్రధాన్యోల్పణం దుష్ఫలితాలను అరికట్టడానికి కృషిచేయడం ప్రాధాన్యం. ప్రధానం కావాలని ఈ నివేదిక మాచిస్తున్నది

అత్యంత ప్రధానమైన ఈ లక్ష్యాన్ని నెరవేర్చుకొనడానికి రెండు విధాల కార్యక్రమాలు నిర్వహించవలసివున్నదని. వ్యవసాయోత్పత్తి నీలకు సంబంధించి హెచ్చుదనం ముఖ్యమైనదనీ, ప్రాథమికవస్తువులతో సేకరణ ధర్మకొంచడం రెండవదని నివేదిక పేర్కొన్నది.

1973లో సరల పెరుగుదల

ఈ సమగ్రమైన ఆర్థిక వ్యవహారాల పద్దులలో అధిక భాగం 1973లో ధరలు పెరిగి. అంచనాకు దరమైన ఎరిస్థితులు ఏర్పడడానికి ఎరిమితమైనవి

1973 డిసెంబర్ 21వ తేదీన చూస్తే వర్తకం ధరల సూచికలో 1972 డిసెంబర్ ఆఖరు నాటికంటె 26 పాయింట్లు అధికంగా కనిపించాయి. అది 1971 డిసెంబర్ నాటి ధరలకంటె దాదాపు పదవైశాతం అధికం

ఈ పెరుగుదలలో 70 శాతం పెరగా ఆహార ధాన్యాలలోను, కాయ తైలాలలోను కనవచ్చింది.

ఈ ఎనాది ఖరీఫ్ పంటలు బాగాపోయాయి హర్షకరంగా వున్నవని ధ్రువపడుతూ ఈ సంవత్సరంలో ఆహార ధాన్యాలఉత్పత్తి 11 కోట్ల టన్నులవరకు వుంటవచ్చునని

(మిగతా 2వ పేజీలో)

లోకసభ నుంచి ప్రతిపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఉత్పన్నమైన తీవ్ర పరిస్థితి గురించి చర్చించడానికి జరిపిన ప్రయత్నం విఫలం కాగా. నేడు లోకసభనుంచి జనసంఘ్, వామ కాంగ్రెసు, సి. పి. ఎం. సభ్యులు వాకౌట్ చేశారు.

నిన్న అసెంబ్లీకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో పోలింగ్ ప్రశాంతంగా జరగడాన్ని హింసాయుధులైన కొందరు నిరోధించినట్లు వారు ఆరోపించారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో నేడే చివరిదశ పోలింగ్

లక్నో ఫిబ్రవరి 25— ఉత్తరప్రదేశ్‌లో రేపు 194 స్థానాలకు జరగనున్న ఎన్నికలలో 2.3 కోట్ల మంది వోటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు

నిన్న మొదటిదశగా 230 స్థానాలకు పోలింగ్ జరిగింది. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలో మొత్తం 425 సీట్లు వున్నాయి

రాష్ట్రంలోగల 54 జిల్లాలలో పశ్చిమ ప్రాంతీయ వారిజ్ఞ ఒక ప్రాంతీయ వారిజ్ఞలో మొత్తం 26 రాజకీయ పక్షాలు ఈ ఎన్నికలలో పోటీచేస్తున్నాయి.

కీలక నియోజకవర్గాలు

రేపు జరగనున్న ఎన్నికలలో ప్రజల దృష్టిని విశేషంగా ఆకర్షించిన ప్రముఖులలో సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ సి. బి. గుప్తా బి. కె. డి. చౌధరీ శ్రీ భరతసింగ్, ఎస్ ఎస్ పి. లెజిస్లేచర్ పార్టీ నాయకుడు అనంతరాం జైస్వాల్ వున్నారు.

శ్రీ సి. బి. గుప్తా ప్రస్తుతం ఎం. ఎల్. ఎ. అయిన బి. కె. డి. అభ్యర్థిపై 12 మంది పోటీ పడ్డారు. శ్రీ జగన్ సింగ్ కాంగ్రెస్ అభ్యర్థి కాక. మరి నలుగురిమంది పోటీ పడుతున్నారు.

రేపటి ఎన్నికలలో మొత్తం 1966 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. వీరిలో కాంగ్రెసు 197, సంస్థా కాంగ్రెసు 177, జనసంఘ్ 183, బి. కె. డి. 168, స్వతంత్ర 105, కామ్రేడ్స్ వారి 101, సి. పి. ఐ. 22, సి. పి. ఎం. 18 ఇండిపెండెంట్లు. ఇతరులు 937 మంది వున్నారు.

నాథ్ పూర్ నియోజకవర్గంలో ఒక అభ్యర్థి మరణించినందున ఎన్నిక నిలిచిపోయింది.

ఒరిస్సాలో 52 సీట్లకు నేడే పోలింగ్

భువనేశ్వర్, ఫిబ్రవరి 25— రేపు ఒరిస్సాలో 52 స్థానాలకు జరగనున్న ఎన్నికలలో పోలింగ్ జరుగుతుంది. 206 మంది అభ్యర్థులు రంగంలో వున్నారు. వీరిలో మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రులు శ్రీ బిజూపట్నాయక్. శ్రీ రాజేంద్రనారాయణ్ సింగ్‌దేవ్, 10 మంది మాజీ కాబినెట్ మంత్రులు, ముగ్గురు పార్లమెంటు సభ్యులు వున్నారు.

147 సీట్లుగల ఒరిస్సా అసెంబ్లీ ఎన్నికలు దీనితో ముగుస్తాయి. ఫిబ్రవరి 22 ఎన్నికలలో 94 నియోజకవర్గాలలో ఎన్నికలు జరిగాయి. ఒక నియోజకవర్గంలో పోలింగ్ రద్దుచేశారు

ప్రగతి పార్టీ నాయకుడైన శ్రీ బిజూ పట్నాయక్ రాజనగర్ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి సహా ముగ్గురితో పోటీని ఎదుర్కొంటున్నారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సింగ్‌దేవ్ కాంగ్రెస్ అభ్యర్థితో బోలంగీర్ నియోజకవర్గంలో ముఖాముఖి పోటీలో వున్నారు.

మణిపూర్ చివరిదశ ఓటింగ్

మణిపూర్, ఫిబ్రవరి 25— మణిపూర్‌లో నేడు చివరి దశగా 19 నియోజకవర్గాలకు పంపిణీచేసిన 640 కేంద్రాలలో పోలింగ్ ప్రశాంతంగా ప్రారంభమైంది. సుమారు 31 మంది ఓటర్లు నేడు ఓటింగులో పాల్గొనబోతున్నారు ఒక స్త్రీ సహా మొత్తం 169 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

వీరిలో మణిపూర్ విధాన్ సభ్యులు 31 కాంగ్రెసు 27, సోషలిస్టు పార్టీ 17 సి. పి. ఐ 15 సంస్థా కాంగ్రెసు 11 సి. పి. ఎం. డి ఇండిపెండెంట్లు 58 మంది వున్నారు.

ఇంఫాల్ జిల్లాలోని ఎన్నికలలో ఆరు నియోజకవర్గాలు మరియు ఉఖ్రుల్ నియోజకవర్గం. 26 పోలింగ్ కేంద్రాలు మరి ఓటర్లు వున్నాయి

అలీన, ముస్లిం దేశాలకు పెట్రోల్ సరఫరా

రాయితీ రేట్లకు ఇచ్చే విషయమై

అరబ్ దేశాల పరిశీలన : నాదత్ వివరణ

ఢాకా, ఫిబ్రవరి 25— అలీన దేశాలకు, ముస్లిం దేశాలకు పెట్రోలియం రాయితీరేట్లకు సరఫరా చేసే విషయం పరిశీలన జరుగుతున్నదని అరబ్ దేశాల రాయబారులతో కలసిన పత్రికలతో మాట్లాడుతూ ఇరాన్ ఉపప్రధాని నాదత్ వెల్లడించారు.

ఆఫ్రికన్ దేశాలకు తక్కువకే పెట్రోలు సరఫరా కలుగుతోన్నదనీ, పరిస్థితులకు ఇదే సానుకూలం కలుగజేస్తే విషయం పరిశీలనలో కలదని అయన తెలియజేశారు.

ఇక్కడ 149 దేశాలకు గడిచిన వారంలో జరుగుతున్న సమావేశాలలో ఆయన ఎత్తిచూపారు. ఆయన ఢాకా నుండి ఇస్లామాబాద్ వెళ్లి అక్కడ ఆ దేశ అధ్యక్షుడు శ్రీ భుట్టోతో సమావేశమవుతారు.

బంగ్లాదేశ్‌కు హెచ్చరిక

"ఇతర దేశాలతో వాణిజ్యాలతో సమానమైన ప్రవర్తనకుండండి" అని ఆయన బంగ్లాదేశ్‌కు సలహా ఇచ్చారు.

ప్రకటించిన లోకసభ స్థానంలో పోలింగ్

రాంచీ, ఫిబ్రవరి 25— బిహార్‌లోని ధన్‌బాద్ లోకసభ నియోజకవర్గంలో ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థి మరణించడంతో తాను ప్రకటించిన పోలింగ్ జరిగింది.

త్వరలో ఇండియా, బంగ్లా, పాకిస్తాన్‌లమధ్య మంత్రుల స్థాయి సమావేశం: భుట్టో వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— ఢిల్లీలోనిందం ప్రతిపక్ష నాయకులతో సమావేశమైన సందర్భంలో ఉపప్రధాని శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో మాట్లాడుతూ త్వరలో ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరగనుందని వాకిస్తాన్ ప్రధాని భుట్టో వెల్లడి చేశారు.

లాహోర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 195 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీల సమస్య పరిష్కారానికి త్రిపక్ష సమావేశం మార్చి 15 16 తేదీలలో జరుగుతుందని శ్రీ షిండే తెలియజేశారు.

ఖరీఫ్ పంట దిగుమతి సేకరణ సంతృప్తికరంగా లేదని శ్రీ షిండే అంగీకరించారు ఇప్పటికి 28 లక్షల టన్నుల బియ్యం సేకరించారు.

అనేక రాష్ట్రాలలో ఆహారధాన్యాల సేకరణ తగ్గడానికి, సేకరణ ధరలు, మార్కెట్ ధరలకుమధ్య పెద్ద వ్యత్యాసం వుండడంతో సహా అనేక అంశాలు కారణమని మంత్రి చెప్పారు.

వ్యవసాయ సరుకుల ధరల నిర్ణయం, సంఘం పరిధిలోని వ్యవస్థా గోధుమ సేకరణ ధరలను ముఖ్యమంత్రులు నిర్ణయిస్తారని శ్రీ షిండే చెప్పారు అ సంఘం నివేదిక ఈ వారంలో అందుతుందని భావిస్తున్నారు

ఆహార ధాన్యాల సేకరణ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలకే సంబంధించి నవిషయం అనుకుంటూనే వుందని, లేవీ ఉత్పత్తులు గిట్టగా ఆమోదకరమైనవి, మిల్లు యజమానులపైన, వ్యాపారులపైన, ఉత్పత్తి దారులపైన ఆంక్షలు విధించడంతోసహా అనేక చర్యలు తీసుకొన్నట్లు మంత్రి వివరించారు.

రైలు-లారీ ఢీ: ఒకని మరణం

సరసరావుపేట — సాతులూరు రైలుమార్గ మధ్య దుర్ఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 25— నర్సరావుపేట నాతులూరు రైలుమార్గ మధ్య ఒక కూలీలు ఎక్కువగా వెళ్లే మధ్యాహ్న సరదాల గుండూరు వ్యాపించడం రైలు లారీ ఢీకొనగా ఒక రైలు లారీ పూర్తిగా దగ్ధమయింది. లారీ డ్రైవరు, క్లీనరు గాయాలు తగిలాయి.

లారీ డ్రైవరు తొలుత రెండ్ క్రాసింగ్‌కు కొద్దిగా ముందు లారీని ఆపాడని. లయితే తర్వాత రైలు ఢీకొట్టిందగా ఒక్కసారి లారీని ముందుకు నడిపాడని అని కొందరు విలేకరులకు తెలుస్తున్నది

ఢిల్లీలో కాంగ్రెసు పాటులపై ప్రదర్శన చర్య

హైదరాబాద్, ఫిబ్రవరి 25— మధ్యప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెసువారి అభ్యర్థికి వ్యతిరేకంగా పనిచేసినందుకు ఇద్దరు ప్రముఖులను పార్టీ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రవిశంకర్ శుక్లా సస్పెండ్ చేసినట్టు సమాచారం. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రవిశంకర్ శుక్లా నేడు విలేకరులకు వెల్లడించారు.

ఈ ఇద్దరిలో ఒకరు పార్లమెంటు సభ్యుడు కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వాగేంద్ర మరొకరు రెండవవారు మాజీ ఉపమంత్రి శ్రీ లోకనాథ్ రిషి.

రాష్ట్రాలకిరోసిన్ కోటాలో కోత కొనసాగింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— రాష్ట్రాలకు కిరోసిన్ కోటాలో కోత విధించడం కొనసాగుతుందని ఈ నెలలో విధించిన 20 శాతం కోత వచ్చే మార్చి నెలలోనూ కొనసాగుతుందని.

బహిరాష్ట్ర, దేశంలోని సరఫరాపద్ధతి ప్రాంతాలలో ఎన్నికలు కిరోసిన్ కొరతతో పడిన సమస్యలు అర్థమవుతోన్నందుకు సింహావలోకనంగా పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ దేవకాంత్ బరువా నేడు రాజ్యసభలో ఈ విషయం మీద వివరణనిచ్చారు.

ప్రస్తుతం బాగా ఒత్తిడిగా వున్న డీజిల్ ఆయిల్, పర్నీస్ ఆయిల్ ఉత్పత్తి పెంచడం జరుగుతుందని శ్రీ బరువా చెప్పారు.

అయితే డీజిల్ ఆయిల్ అవసరాలకు సంబంధించి ఒత్తిడి తగ్గినట్టయితే, అవసరాలకు కిరోసిన్ కోటాలో కోత విధించడం జరుగుతుందని అయన వివరించారు.

పెట్రోలియం కాలుష్యం కిరోసిన్ కోటా రద్దు చేయడం ప్రస్తుతానికి లేదని మంత్రి చెప్పారు.

అయితే, శ్రీ బరువా కొన్ని ప్రశ్నలకు సమాధానంగా, పెట్రోలు నిల్వలు తగ్గిపోతుగా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలకు వస్తున్న సరఫరాలు ఆటంకాన్ని పరిశీలించి యివ్వడమౌతున్నదనీ. పెట్రోలు అమ్మే రేషన్ షాపులు ప్రభుత్వంవారుకోవచ్చునని ఆయన అన్నారు.

రాష్ట్రాలు ధరల నిర్ణయించడానికి సంబంధించి లేదనీ, ప్రస్తుతం కిరోసిన్ రేషన్ సంగ్ విధించడం సాధ్యమవుతుందని అయన చెప్పారు.

'ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి ప్రతిపక్షాలే బాధ్యులు'

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ సందర్భంలో

పార్లమెంట్‌లో కాంగ్రెసు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 25— దేశంలో ప్రస్తుత ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెసు పార్టీయేతర ప్రతిపక్షాలు ప్రజలపట్ల కారణమని కాంగ్రెసు సభ్యులు సభ్యులు గురువారం ఆరోపణలు చేశారు

రాష్ట్రపతి ప్రసంగంపై జరిగిన చర్చలో పాల్గొంటూ ఆయన సభ్యులు నేడు తర్కించారు వారు వాదించారు

రాష్ట్రపతి ప్రసంగం "నిస్సారంగా వున్నదనీ, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరోధించడం పట్ల ప్రభుత్వం పరిష్కారం చూపలేదనీ అన్నారు. అధ్యక్షుడు నిర్వహించారు. ఆర్థికపరిస్థితులు ఆర్థికపరిస్థితి

ఆర్థిక సంక్షోభానికి కాంగ్రెసు పార్టీయేతర ప్రతిపక్షాలే కారణమని కాంగ్రెసు సభ్యులు సభ్యులు గురువారం ఆరోపణలు చేశారు

అయితే, ప్రధాని ఘాటుగా స్పందించి నప్పుడు అధికారపక్ష స్థానాలు ఖాళీ అయినవి ఎన్నికలు జరిగితే చెప్పాలనని పరిశీలించారు

ధరల అగమనం

ధరల పెరుగుదల నిరోధించడానికి ప్రభుత్వం ఎంతమేరకు ప్రయత్నం చేస్తుందని విలేకరులు ప్రశ్నించగా కారణ ఎవరు

1974 ఫిబ్రవరి 26 మంగళవారం	1974 ఫిబ్రవరి 27 బుధవారం
శ్రీప్రమోదీత నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ దశమి ఉ॥ 12-40 రేవతి: ఉ॥ 9-35 వర్జం: తె॥ 5-30 లకు	శ్రీప్రమోదీత నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పంచమి: ఉ॥ 12-01 అశ్వని: ఉ॥ 9-29 వర్జం: ఉ॥ 7-08 వరకు: రా॥ 8-52 నుంచి 9-27 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

లాహోర్ మహాసభ

పశ్చిమాసియా వివాదంలో తమదే పైచేయి అయినట్టుగా లాహోర్‌లో సమావేశమైన ఇస్లామిక్ రాజ్యాలు మొన్న కొన్ని తీర్మానాలు చేశాయి. ఇందువల్ల సమస్య ఏంతవరకు పరిష్కారోన్ముఖం కాగలదో చెప్పలేము

ఇజ్రాయెల్‌ముందు సైనికంగా తాము తీసికట్టు అన్న ప్రతీతిని అరబ్‌రాజ్యాలు గత సంవత్సరపు యుద్ధంలో తొలగించుకున్నమాట నిజమే. ముఖ్యంగా ఈజిప్టు యుద్ధం తొలి రోజులలో సినాయ్ రంగంలో పురోగమించి తన సైనికబలాన్ని నిరూపించుకున్నది. అటు సిరియాకూడా తాను ఒకనాటివలె బలహీనంగా లేనని నిరూపించుకున్నది. అవి సాధించిన తొలి విజయాలతో మొత్తం అరబ్ జాతిలోనే ఆత్మవిశ్వాసం పెరిగింది.

మరొకవైపున అరబ్‌రాజ్యాలు క్రూడాయిల్‌ను రాజకీయపు ఆయుధంగా ఉపయోగించడాన్ని కూడా గత సంవత్సరపు పశ్చిమాసియా యుద్ధ సందర్భంలో తొలిసారిగా నేర్చుకున్నాయి. అవి తమ క్రూడాయిల్ ఉత్పత్తిని ఒక్కసారిగా తగ్గించివేయడానికి, ధరలను విపరీతంగా పెంచివేయడానికి నిర్ణయించడంతో పేద, ధనికదేశాల భేదంలేకుండా మొత్తం ప్రపంచమే తీవ్ర సంక్షోభంలో మునిగింది. అంతవరకు ఇజ్రాయెల్ పట్ల సానుభూతితో వ్యవహరిస్తున్న అనేకదేశాలు తమ వైఖరిని మార్చుకోవలసి వచ్చింది. కొన్ని పాశ్చాత్యదేశాలు అరబ్‌రాజ్యాలకు ఆయుధాలిచ్చి క్రూడాయిల్‌ను సంపాదించుకోవలసిన పరిస్థితిలో పడ్డాయి. తక్కిన దేశాలవలె అరబ్ క్రూడాయిల్‌పై ఆధారపడని అమెరికా, నెదర్లాండ్స్‌కూడా అరబ్‌రాజ్యాల నిర్ణయంతో తలక్రిందులైంది. అరబ్‌దేశాల ఆత్మవిశ్వాసం పెరగడానికి ఇదికూడా తోడ్పడింది.

అయితే, ఆత్మవిశ్వాసంతో వ్యవహరించడంవేరు, పట్టువిడుపులులేని మొండివైఖరితో వ్యవహరించడంవేరు లాహోర్ శిఖరాగ్రసభ చేసిన తీర్మానాలు — ముఖ్యంగా జెరుసలెం సమస్యపై — పట్టువిడుపులతో కూడినవిగాలేదు జెరుసలెంను ఏమైనాసరే, అరబ్‌లకు అప్పగించితిరాలని శిఖరాగ్రసభ తీర్మానం పేర్కొంటున్నది ఇది ప్రస్తుతం పశ్చిమాసియాలో రాజీ ప్రతిపాదనలద్వారా శాంతి స్థాపనకు యత్నిస్తున్న అమెరికా, రష్యాల కృషికి రోహిదకరం కాగలదా అని అనుమానం కలిగించకతప్పదు

అరబ్‌రాజ్యాలలోకెల్లా ఈజిప్టు మాత్రమే కొంత వాస్తవికమైన వైఖరిని అవలంబిస్తున్నది. సరిహద్దుల మార్పు విషయంలో ఈజిప్టు తన పట్టుదలను కొంత సడలించుకున్నందునే ఇజ్రాయెల్ సూయెజ్ పశ్చిమతీరం నుంచి, సీనాయ్‌లో కొంతభాగంనుంచి వెనుకకు ఉపసంహరించుకొనడానికి అంగీకరించింది. గోలన్‌హైట్స్ రంగంలో ఇట్టి సర్దుబాట్లకు సిరియా అంగీకరించనందున, ఇప్పటికీ అక్కడ తరచుగా యుద్ధవిరమణ ఉల్లంఘనలు జరుగుతున్నాయి అయితే, మొన్న ఈజిప్టు అధ్యక్షుడు సాదత్ సిరియన్‌రంగంలో కూడా త్వరలో ఒప్పందం కుదరగలదని ఆశాభావం వెలిబుచ్చారు. అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్ దౌత్యస్ఫూర్తి సఫలితంగా ఇది సాధ్యం కాగలదా అని ఆశించవచ్చు.

పోతే, జెరుసలెం విషయంలో ఇస్లామిక్ శిఖరాగ్రసభ వైఖరి సమస్యను క్లిష్టం చేస్తున్నది. జెరుసలెంను పదలిపెట్టడానికి ఇజ్రాయెల్ సుముఖరాకూడా అంగీకరించడంలేదు. ఇదే విధంగా పాలస్తీనా కొందిశీలుల పునరావాసం కూడా విషమ సమస్యగా పరిణమించవచ్చు. సిరియన్ రంగంలో ఒప్పందం కుదిరితే జనీవాలో శాంతి మహాసభ పునఃప్రారంభం కావడానికి అవకాశం కలుగుతుంది. ఆ సందర్భంలో అరబ్‌రాజ్యాలు మరింత పట్టువిడుపుల వైఖరిని ప్రదర్శించకపోతే అది జయప్రదం కాగల అవకాశాలు అంతగా వుండవు.

"ప్రపంచ సమస్యలపట్ల ఇండియాతో ఏకీభావం"

ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ ప్రకటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25— అన్ని అర్థిక, రాజకీయ అంతరాయాలు సమస్యల పట్ల ఇండియా వైఖరితో తాను ఎంతో విస్తున్నట్టు ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ నేడిక్కడ ప్రకటించారు.

ఇండియా ఇస్లాం దేశం కాకపోయినా, ఆదు కోట్ల మంది మహమ్మదీయుల జనాభా వున్నందువల్ల లాహోర్‌లో జరిగిన ఇస్లాం దేశాల శిఖరాగ్రసభకు 'పరిశీలకుని'స్థాయిలో ఆహ్వానించి వుండవలసిందన్న భారతదేశం అభిప్రాయాన్ని పూర్తిగా సమర్థిస్తున్నట్టు కూడా అయన వివరించారు.

ఢాకా వెళ్ళబోయే ముందు విమానాశ్రయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇండియా ఈజిప్టుల మధ్య సమైక్యత, సహకారం చిరకాలంగా మైనదనీ ఈ సంబంధం నిరంతరం కొనసాగగలదని అన్నారు.

ఇస్లాందేశాల శిఖరాగ్ర సభలో 60 కోట్ల మంది మహమ్మదీయుల నాయకులు చేసిన ప్రకటనను మొత్తం ప్రపంచం గమనించగలదని, ఇజ్రాయెల్ "దురాక్రమణ, రాజ్య విస్తరణ విధానాలను" విడనాడాలన్న అభిప్రాయాన్ని గట్టిగా వ్యక్తం చేశారు

సూయెజ్ తెరచే సమస్య

సూయెజ్ నుంచి సైనికదళాల ఉపసంహరణ అనంతరం సూయెజ్ కాల్వను తెరచే అవకాశాల గురించి అడుగగా, కాల్వ తెరవడానికి ప్రయత్నాలు ప్రారంభమైనాయని అన్నారు.

"అయితే పేలుడు పదార్థాలు, మందుపాతరలు లాంటివి విపరీతంగా వున్నాయి అని వివరించారు.

వాణిజ్య నౌకల ప్రయాణానికి సూయెజ్ కాలువ అధికారులు సన్నాహాలు చేస్తున్నారని, విస్తరి లేక్‌లో చిక్కుకొనిపోయిన 15 ఓడల త్వరలో విడుదల కాగలవన్న ఆశాభావాన్ని ఈజిప్టు ప్రెసిడెంట్ వ్యక్తం చేశారు

ప్రపంచం అభివృద్ధిపథికి, ముఖ్యంగా మిత్రదేశమైన ఇండియా అభివృద్ధికి సూయెజ్ త్వరగా ప్రారంభం కాగలదని అన్నారు

అమెరికా విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ కిసింజర్‌తో జరిపిన చర్చలవల్ల ఎత్తుకు అసియాలో శాశ్వత శాంతి సాధ్యం కాగలదని అనుకొంటున్నారా అని అడుగగా సాదత్ ఇలా స్పందించారు.

"ఈ చర్చలవల్ల శాశ్వత శాంతి సాధ్యమవుతుందని ఆశిద్దాం. అయితే ఇప్పటివరకు దూసే కిసింజర్‌తో ఇన్నిసార్లు సమావేశం జరిపినా ఏమంటి అని కనిపించడం లేదు"

సాదత్ ఢాకా పయనం

ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్ నేటి ఉదయం ఢాకా బయలుదేరారు

ఢాకా, ఫిబ్రవరి 25. ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ నేటి మధ్యాహ్నం ఢిల్లీ నుంచి ఢాకా వచ్చారు

రెండు రోజుల కార్యక్రమం ప్రకారం ఆయన ఇక్కడ ఒక రోజు వుంటారు తిరిగి రేపు ఉదయం కరాచీ వెడతారు.

బంగాదేశ్‌లో అడుగుపెట్టిన తొలి అరబ్ దేశ నాయకుడు శ్రీ సాదత్, యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో అనంతరం ఎర్పడుతుకున్నవి రెండవ నాయకుడు

శ్రీ సాదత్‌కు పలకల లాంచనాలతో స్వాగతం లభించింది.

విమానం దిగగానే వేదికపై సాదత్ పిల్లలు జడికారు బంగ్లాదేశ్, ఈజిప్టు జాతీయ గీతాలు ఆలాపన జరిగింది

బంగ్లాదేశ్ సైనికదళాలు గౌరవవందనం చేశాయి

ఇండియన్ సైనిక అనోసియేషన్‌తో ఫిబ్రవరి 21 వ తేదీన కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం ఇండియన్ ఎయిర్ లైన్స్ సంస్థవారు తమ కొత్త పర్వీసులలో జస్ట్ విమానాలను ఎక్కువగా ప్రవేశపెట్టగల రని న్యూఢిల్లీ వార్త.

సాదత్ ఢాకా ఆగమనం

రాష్ట్రంలో పలుచోట్ల నిఘా శాఖ దాడులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ఎరువులను అక్రమంగా నిల్వ చేసినందుకు, లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్నందుకు ఎత్తిపు గోదావరి జిల్లా సామర్లకోటకు చెందిన శ్రీ కె రామారావు శ్రీ టి. బుల్లి రాజులను నిఘా శాఖ అధికారులు గత శుక్రవారం అరెస్ట్ చేశారు. వారినుంచి 37 బస్తాల ఎరువులను స్వాధీనం చేసుకున్నారు.

అనంతపురం జిల్లా కదిరిలో నిఘా శాఖ అధికారులు ఈ నెల 22 వ తేదీన ఆర్. వెంకట నారాయణను దుకాణం వద్ద జరిపి 295 బస్తాల నిల్వం స్వాధీనం చేసుకున్నారు. ఎటి ధరవ 16,100 రూపాయలు డీలర్‌ను అరెస్టు చేశారు

గుంటూరు జిల్లా నందివెలుగులో గల శ్రీ వెంకటేశ్వర రైస్ మిల్లుపై నిఘా శాఖ అధికారులు గత శనివారం దాడిజరిపి 28 క్వింటాళ్ళ ధాన్యం సాధీనం చేసుకున్నారు వాటి ధరవ 2 700 రూపాయలు మిల్లు పార్టనర్ కమ్మిల శేషగిరిరావును అరెస్టు చేశారు.

ఉత్తర బొంబాయిలో పోలీసు కాల్పులు

ఇద్దరికి తీవ్రంగా గాయాలు

బొంబాయి ఫిబ్రవరి 24— ఉత్తర బొంబాయిలోని భోయివాడ వద్ద నేటి మధ్యాహ్నం తమపై దాడికివచ్చిన మూడు వేలమంది గుంపును చెదరగొట్టడానికి పోలీసులు ఎడు రౌండ్లు కాల్పులు జరపగా ఇద్దరికి తీవ్రంగా గాయాలు తగిలాయి

దాడిలో పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుకు కుడి భుజం జారినట్టు పోలీసులు తెలిపారు

మూడు వేలమంది గుంపు రాళ్ళదాడి చేసి, పోలీసుల మీద బాణసంచాతో దాడిజరిపారు

బలహీన వర్గాల సంక్షేమం

ముఖ్యమంత్రికి ప్రధాని సూచన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ జలగం వెంగళరావు నామినేట్ చేయబడిన వెంటనే బలహీనవర్గాలు, మైనారిటీల సంక్షేమానికి సంబంధించి ప్రధాని శ్రీ వెంగళరావుకు ముఖ్యమైనటి సూచన చేశారు

నేటి నాయుంత్రం ఇక్కడ చేసిన కార్మికుల సమావేశంలో ఈ వివరాన్ని వెల్లడిస్తూ శ్రీ వెంగళరావు మనం వాగ్దానాలను నిలబెట్టకోలేదని బలహీనవర్గాలు భావించరాదని, వారికి సహాయపడడంలో ఎక్కడా వివలం కారాదని ప్రధాని తనకు చెప్పినట్టు పేర్కొన్నారు.

గుజరాత్ అసెంబ్లీ రద్దుకు కేంద్రం వైముఖ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయడాన్ని కేంద్రం తోసిపుచ్చింది అయితే రాష్ట్రంలో నానాటి సాయిలోపిస్తున్న ప్రభుత్వ స్థానాలను సాధారణ పరిస్థితులను పునరుద్ధరించడానికి వివిధ ఎరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నది.

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ కాకుండా రాష్ట్రానికి చెందిన సీనియర్ కాంగ్రెసు నాయకులతో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు సుదీర్ఘ చర్చలు జరిపారు.

న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్ ఆర్ గోఖలే కూడా ఈ చర్చలకు హాజరయ్యారు

రాష్ట్రంలో శాంతి భద్రతలను దృఢంగా ఎరిపించాలనే దృష్టితోను, రాజీపాలు చేయాలనే వారి అడుగులకు లెఖిస్లేచర్లు గురి కాకుండా చూడాలనే అదిషాన పరిగ ఆలోచిస్తున్నది

పార్టీని పూర్తిగా పునర్నిర్మించాలని అనుకున్నా కూడా వున్నది. దీనికి సంబంధించిన ప్రధాన నిర్ణయాలు వారం ఎది రోజులలో తీసుకొనవచ్చునని సూచనలు కనిపిస్తున్నాయి

కేంద్ర హోం మంత్రిత్వశాఖకు చెందిన సీనియర్ అధికారులతో ప్రస్తుతం ఇక్కడ సమావేశం చేసివున్న గుజరాత్ గవర్నరు సలహాదారు శ్రీ హెచ్ సి పటేల్ చర్చలు సాగిస్తున్నారు.

అహ్మదాబాద్‌లో తిరిగి కొల్పులు

అహ్మదాబాద్ ఫిబ్రవరి 24— గృహదహనాలు లూటీలు, రాళ్ళు రువ్వడం నేడు కూడా నగరంలో కొనసాగింపుతో పోలీసులు రెండుసార్లు కాల్పులు జరిపారు

బరోడాలో పోలీసు కాల్పులు: ఒకని మృతి

బరోడా, ఫిబ్రవరి 24— నగరంలోని రెండు ప్రాంతాలలో కర్ఫ్యును ధిక్కరించిన దౌర్జన్యకారులపై పోలీసులు రాత్రి కాల్పులు జరపగా ఒకరు మరణించారు. మరొక వ్యక్తి గాయపడ్డాడు

ఆర్థిక పరిస్థితిపై వార్షిక నివేదిక

(1 వ పేజీ తరువాయి)

అంచనా వేస్తున్నట్టు ఈ నివేదిక తెల్పుతున్నది

కడచిన రెండు సంవత్సరాలలో కొరతలు పెరిగిపోయిన కారణంగా ఆర్థిక వ్యవస్థలో మొత్తం గిరాకీ, మొత్తం సరఫరాకి మధ్య ఏర్పడిన తీవ్రమైన వ్యత్యాసాన్ని తొలగించడానికి ఒక్క ఏడాదిలో ఎంతటు పాగా ఎంతినంత మాత్రాన చాలదనీ నివేదిక పేర్కొన్నది

పోయిన రెండు సంవత్సరాలలో చెలామణీలోకివచ్చిన ద్రవ్యం పెరుగుదల రేటు హెచ్చుగా వుండడంతోవాటులోటు బడ్జెట్టు కరంతరం కొనసాగించడం కూడా జరగడం వల్ల దేశంలో ద్రవ్యోల్బణ దుష్ఫలితాలు మరింగా కానవచ్చినట్టు ఈనివేదిక స్పష్టం చేస్తున్నది

పారిశ్రామిక ఉత్పత్తులలో తీవ్ర ప్రతిష్టంభన

1973లో పారిశ్రామిక ఉత్పత్తులలో ప్రతిష్టంభన ఏర్పడినదని ఈ నివేదిక తీవ్రాందోళన వ్యక్తంచేస్తున్నది

ఈ ఏడాదిలో వ్యవసాయోత్పత్తులు అధికంకావడం కారణంగా ఎగుమతులరంగంలో గణనీయమైన పెరుగుదల కనిపించడం మన ఆర్థిక వ్యవస్థలో మరొక ఆశాజనకమైన అంశమనీ నివేదిక వివరిస్తున్నది

అయితే, దిగుమతులలో విపరీతమైన పెరుగుదల వుండడంవల్ల వ్యత్యాసం మరింతగా పెరిగిపోయింది. ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనవలసిన పరిస్థితి ఏర్పడడమే కాకుండా, రెండవ సంవత్సరం చివరి మాసాలలో ముడి పెట్రోల్ ధరలు పెరిగిపోవడం వల్ల కూడా మరింత తీవ్ర సమస్య ఉత్పన్నమైనదని మన చెల్లింపులలో వ్యత్యాసం విషమ రూపాన్ని దాల్చే స్థితి ఏర్పడిందని నివేదిక పేర్కొన్నది

ద్రవ్యోల్బణ అరిష్టాన్ని కూడా టి వెళ్ళతో నిర్మూలించడానికి ఆహారోత్పత్తి పెంచడంతోపాటు ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న మొత్తం గిరాకీ పెరుగుదల రేటును కూడా మరింత సమర్థంగా అరికట్టాలని నివేదిక సూచిస్తున్నది.

ఆహార ధాన్యాల నిల్వలను తగినంతగా ఏర్పరచుకోవాలని, సాధారణమైన వ్యాపార ఎత్తడులలో ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనడాన్ని నిలువుదల చేయాలని నివేదిక సిఫారసు చేస్తున్నది.

కర్ణాటకలో ప్రతిపక్షాలవాకౌట్

బెంగుళూరు ఫిబ్రవరి 25— కర్ణాటక లెజిస్లేచర్ ఉపయసభల సంయుక్త సమావేశం ముందు సి.పి.ఐ, మహాసభ్ ఏకీకరణ సమితి, ఒక ఇండిపెండెంట్ మెంబరూ మిగతా అన్ని ప్రతిపక్షాలు వాకౌట్ చేశాయి

గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని మాత్రమే ప్రతిబింబిస్తున్నందున, సంయుక్త సమావేశానికి తాము దూరంగా వుండదలచినట్టు అవిపక్షనేత దాయబండు శ్రీ హెచ్ డి దేవగౌడ ఎత్తిచెలవారికి చెప్పారు.

ఇటీవల జరిగిన రైలు ప్రమాదాలపై క్షుణ్ణంగా దర్యాప్తు: రాజ్యసభలో స్టేట్ మంత్రి ఖురేషీ వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25— కడచిన ఆరు నెలలలో జరిగిన రైలు ప్రమాదాలకు దారుతీసిన వాటిని కిషించే విమిత్తం ప్రమాదాల గురించి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని నేడు రాజ్యసభలో రైల్వేశాఖ స్టేట్ మంత్రి మహ్మద్ షఫీ ఖురేషీ తెలియజేశారు.

శ్రీ ఎ జి కులకర్ణి మరి కొందరి ప్రశ్నకు అయన జవాబిస్తూ రైల్వే ఉద్యోగాలలో క్రమశిక్షణ సమస్యను కూడా సమీక్షించనున్నట్టు చెప్పారు

రైల్వే ప్రమాదాలు సంబంధించి రైలు ఇంజన్లమంచి కిప్పును బయట వారి చేయడాన్ని విద్రోహ చర్యగా ప్రభుత్వం నిర్వచిస్తుంది

దక్షిణ రైల్వేలో రైళ్ళ రద్దు: మంత్రి ఖండన

బొగ్గు కొరత పరిణామంగా దక్షిణ రైల్వేలో పెక్కు రైళ్ళను రద్దుచేయాలని నిర్ణయించినట్టు వచ్చిన వార్తను మంత్రి శ్రీ ఖురేషీ నేడు లోకసభలో ఖండించారు.

శ్రీ సిహోర్ లక్కర్ అడిగిన ప్రశ్నకు సావధానం తీర్మానానికి అయన జవాబిస్తూ, 1973 నవంబరులో రద్దు చేసిన రైళ్ళ సర్వీసులుగాక, దక్షిణ రైల్వేలో కొత్తగా రద్దయిన సర్వీసులేవీ లేవని చెప్పారు. రైల్వేలో బొగ్గు వినియోగాన్ని తగ్గించవలసిందని అయన అన్నారు

అహ్మదాబాద్‌లో దౌర్జన్య చర్యలు

(1వ పేజీ తరువాయి)

రాజీనామాలు యివ్వాలని కోరుతూ మాజీ పంచాయతీ శ్రీ రామ్‌జీ భాయ్‌కార్కారీ, శ్రీ దివ్యకాంత్ శాంతిలాల్ నివాస భవనాల వద్దకు ఆందోళనకారులు ఊరేగింపులు జరిపారు

విద్యార్థులు గత రాత్రి తినుకుపోయిన రోడ్డు రవాణా బస్సు చెడిపోయిన ఎస్‌టిలో నేడు దొరికింది.

బరోడాలో దౌర్జన్యకాండ

బరోడా, ఫిబ్రవరి 25— నగరంలో వివిధ జనసమ్మర్దంగల రావుపురా, లహెరిపురా, మంజలపూర్, వాడీ, బాపుండి ప్రాంతాలలో గుంపుల దోపిడీలు, దహనకాండ, రాళ్ళు రువ్వడం ఎక్కువగా వుండిన నేడు పోలీసులు ఎలుగాల్పు లరిపారక చేశారు. అనేక దాడులు, అల్లరి తూటాలు ప్రేల్చారు

రావుపురా ప్రాంతంలో ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్‌ను దౌర్జన్య మూకలు ధ్వంసంచేశాయి లహెరిపురా వాడ వాడలలో ఇరిపోను స్థంభాలను గుంపులు పెరిగిపోయాయి కిలోమీ ప్రాంతాలన్నిటిలోను రోడ్డు దారిపక్కన నిర్మించారు

నంపుల్లణ ఎదుటున్న గుంపులను చెదరగొట్టడానికి నగరంలోని వివిధ పోలీసులు కాల్పులు జరిపారు. మారణాయుధాలవల్ల గాయపడిన అయిదుగురిని ఎస్ ఎస్ జి. ఆస్పత్రిలో చేర్చారు

ఇతర రాష్ట్రాల లాటరీ టిక్కెట్ల అమ్మకంపై నిషేధం

సవాలుచేసే రిట్‌కు రాష్ట్ర హైకోర్టు అనుమతి

("ఆంధ్రజ్యోతి" హైకోర్టు ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 25— ఇతర రాష్ట్రాలు నిర్వహించే లాటరీ టిక్కెట్ల అమ్మకాలను నిషేధించడంపై వికింద బడ్డకు చెందిన శ్రీ లక్ష్మీదాస్ లాల్ చందాని, మరి నలుగురు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై వేసిన రిట్ పిటిషన్‌ను ఆసక్తి చిన్నప్పటికీ నేడు హైకోర్టులో స్వీకరించారు.

పిటిషనర్లు, ఇతర రాష్ట్రాల లాటరీ టికెట్లకు ఇవి రాష్ట్రంలో ఏజంట్లు.

ఆంధ్రప్రదేశ్ లాటరీల చట్టం 1968 క్రింద ఇవి రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల లాటరీ టిక్కెట్ల అమ్మకం చట్టవిరుద్ధం. ఆ విధంగా అమ్మే వారిపై చర్య తీసుకోవలసిందిగా గత డిసెంబరు 24 వ తేదీన రాష్ట్ర ప్రభుత్వం పోలీసు జనరల్ కి సెమో పంపింది

తమ టిక్కెట్ల అమ్మకాలకు ఎటువంటి ఆటంకం వుండరాదని కోరుతూ పిటిషనర్లు రిట్ వేశారు

వరంగల్లులో ఎరువుల వ్యాపారి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు ఫిబ్రవరి 25— ఎరువుల సరఫరాలో చట్ట వ్యతిరేక చర్యలకు పాలు పడినందుకు వరంగల్లులో వి పులూరి రామయ్య అండ్ సన్స్ యజమాని పులూరి కె లాలయ్యను పోలీసులు గత శుక్రవారం ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేశారు.

రాజమండ్రి గవర్నమెంటు కాలేజి విద్యార్థుల సమ్మె విరమణ

రాజమండ్రి, ఫిబ్రవరి 25— స్థానిక గవర్నమెంటు కాలేజి విద్యార్థులు 14 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మెను నేడు విరమించినట్టు కాలేజి విద్యార్థి సంఘ అధ్యక్షుడు శ్రీ ఎ రామారావురెడ్డి ఇక్కడ విలేకరులకు చెప్పారు

తమకిష్టమైన విద్యార్థులపై యూనియన్ కార్యవరణ సంఘం వి బరి 24 వ తేదీన వెద్యశాఖ రికమండు కలుగుకొని వెళ్లండు ఎదిలిలు పునర్విద్యార్థులనుంచి లిఖితపూర్వకంగా హామీనివ్వాలని కోరినట్టు మద్రాసు వార్త

వర్ధమాన దేశాలపై పెట్రోల్ సంక్షోభం ప్రభావం

ఢిల్లీలో సాదత్, శ్రీమతి గాంధి మధ్య చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 24— వర్ధమాన దేశాలపై క్షీణిస్తున్న ఆర్థిక పరిస్థితులు పెట్రోల్ సంక్షోభం ప్రభావం గురించి ఇండియా, ఈజిప్టులు చర్చలు జరిపాయి ప్రపంచ శాంతి అంతర్జాతీయ సహకారం సాధించడంలో అలీన విధానమే గణనీయమైన పాత్ర వహించగలదన్న నిర్ణయానికి చర్చలలో రావడం రగింది

శ్రీ సాదత్, ప్రధాని శ్రీమతి గాంధి మధ్య రెండున్నర గంటలసేపు జరిగిన చర్చలలో ఉభయ దేశాలమధ్య ఆర్థిక రాజకీయ సహకారానికి సంబంధించి తీసుకోవలసిన చర్యలు, అవలంబించవలసిన మార్గాలు మొదలైన అంశాలు వున్నాయి

ఉపఖండంలో పరిస్థితులను శ్రీమతి గాంధి సమీక్షిస్తూ పాకిస్తానీతో సాధారణ సంబంధాలు నెలకొల్పడానికి ఇండియా, బంగ్లాదేశ్‌లు తీసుకున్న చర్యల గురించి సాదత్‌కు వివరించారు ఇండియా చర్యలను సాదత్ అభినందించారు

రేపు సందర్భంగా, పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించడం గురించి ఉభయులు సంతృప్తి వ్యక్తంచేశారు పాకిస్తాన్ బంగ్లాను గుర్తించడంవల్ల దక్షిణాసియా సమితిలో అడ్డంకి ఎర్పడినట్టయింది అనీ, ఇప్పుడు నాయకులు కొంత ఊపిరి పీల్చుకున్నారని వారి అభిప్రాయం

ఈనాడు జరిగే అనేకదేశాల సమన్వయ సంఘం సమస్య గురించి ఉభయులు పరస్పర అభిప్రాయాలు వెలిబుచ్చుకున్నారు.

ఎక్కువాసియాలో ప్రస్తుత పరిస్థితులను గురించి శ్రీసాదత్ ప్రధాని శ్రీమతి గాంధికి వివరించారు సైన్యం ఉపసంహరణ అనంతరం సంఘటనల గురించి కూడా అయన తెలియజేశారు గోలాన్ హైట్స్‌లో ఇటీవల జరిగిన ఘర్షణల గురించి కూడా అయన వివరించారు.

ఆరబ్‌లకు ఇండియా మద్దతు: రాష్ట్రపతి శ్రీ గిరి హామీ

అరబ్ ప్రజలకు ఇండియా మద్దతు వుంటుందని రాష్ట్రపతి శ్రీ గిరి నేడు స్పష్టం చేశారు ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ సాదత్‌కు ఇచ్చిన విందులో అయన ప్రసంగిస్తూ మేము, మా పొరుగువారు కూడా మీదు కొనసాగిస్తున్న మహత్తర పోరాటానికి మద్దతు విస్తారం అని అన్నారు

ఫ్రాన్స్ సహకారంతో యుద్ధ నౌకల నిర్మాణం

కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ఫ్రాన్స్ సహకారంతో అత్యంత ఆధునికమైన యుద్ధ నౌకలను నిర్మించాలని ఇండియా నిర్ణయించింది ఈ నౌకలలో జలాంతర్గామి రాకెట్ వ్యతిరేక సాధనాలు కూడా వుంటాయి.

1980 నాటికి ఇండియా కొనాతీరం వెడబొవవరాల దృష్యా ఇండియాకు 25 30 యుద్ధ నౌకలు అవసరమని రక్షణ శాఖ ఎంపులు భావిస్తున్నారు.

యుద్ధ నౌకల నిర్మాణం 1975 మధ్య నాటికి బొంబాయిలోని మజగాం డాక్‌లో ప్రారంభిస్తారు. 1978 నాటికి మొదటి ఓడ తయారవుతుంది

చిన్న యుద్ధ నౌకల సమాచార కోసం ఏన దేశం ఫ్రాన్స్, ఇటలీ, బ్రిటన్‌లను కోరింది చివరకు ఫ్రెంచి సమాచారమే మన రక్షణ మంత్రిత్వశాఖ అమోదించింది.

పంటల భీమా పథకం

జనరల్ ఇన్సూరెన్స్ సంస్థకు శ్రీ చవాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 25— పంటల భీమా కార్యక్రమాన్ని చేపట్టవలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు సాధారణ బీమా సంస్థను కోరారు.

సంస్థకొత్త బోర్డు ప్రథమ సమావేశంలో శ్రీ చవాన్ ప్రారంభోపన్యాసమిస్తూ, సంప్రదాయ సిద్ధంకాని రంగాలలో వ్యాపారాన్ని విస్తరించవలసిందిగా సంస్థను సూచించారు

పాలసీదారు అందరికీ న్యాయం సిద్ధించి, సమానంగా ప్రీమియంరేటు లభించేటట్టు అనువుగా ప్రస్తుత రేటింగ్ వ్యవస్థను మరింత మెరుగుపరచవలసిన అవసరాన్ని శ్రీ చవాన్ బోర్డు దృష్టికి తెచ్చారు

సాధారణ బీమా జాతీయకరణను ముందు, వాణిజ్య పారిశ్రామికవేత్తల చిన్నచేతలలో ఎండి కొంతమందికి మాత్రమే ప్రయోజనకారిగా వుండేదనీ అలా కాక ఇప్పుడు ఆర్థిక వ్యవస్థలో హామీ భాగంగా సాధారణ బీమా కార్యకలాపాలను విస్తృత పరచవలసిందిగా బోర్డును శ్రీ చవాన్ కోరారు.

పంటల బీమా కార్యక్రమాన్ని చేపట్టవలసిన అవసరాన్ని శ్రీ చవాన్ పార్లమెంటు సభ్యులు పలువురు ప్రస్తావించారని, ఆ విషయాన్ని పరిశీలిస్తామని అయన చెప్పారు.

పంటల భీమా కార్యక్రమం సాధక బాధకాలు పరిశీలనకు సర్వే అవ్వడే ఒక పైలట్ స్కీమును ప్రారంభించడంపై ఆర్థిక మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ విషయమై పాంకేతిక అర్థిక నిపుణులతో రంగాలలో ఎదురు కాగల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు సాధ్యమైనదంతా చేయాలని బోర్డును అయన విజ్ఞప్తి చేశారు.

కొనుగోలు ఎరిష్కారానికి దృష్టి కేంద్రీకరించి ఎక్కువ వలసిందిగా శ్రీ చవాన్ కోరారు ఇన్సూరెన్స్ ఆర్థికరణ లక్ష్యం. అపకతపకరణ లోపలగించి. సమస్యలన్నీ మూలంగా వ్యాపారం ఎండేందుకు ఉద్దేశించ కడంలో అయన చెప్పారు ఎగుమతులలోని బలహీనవర్గాలకు తగినకర్షం అందేందుకు కృషి చెయ్యవలసిందిని యూజ మాన్యానికి విజ్ఞప్తి చేశారు

దాదాపుకరణను వ్యతిరేకించిన విధంగానే ఆర్థికరణ లక్ష్యాల వారు ఉద్యోగుల మద్దతు, సహకారం ఎంతగానో అవసరమని అయన స్పష్టం చేశారు.

ఎంటల ఫీమా కార్యక్రమం సాధక బాధకాలు పరిశీలనకు సర్వ అవ్వడే ఒక పైలట్ స్కీమును ప్రారంభించడంపై ఆర్థిక మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు ఈ విషయమై పాంకేతిక అర్థిక నిపుణులతో రంగాలలో ఎదురు కాగల సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు సాధ్యమైనదంతా చేయాలని బోర్డును అయన విజ్ఞప్తి చేశారు.

కొనుగోలు ఎరిష్కారానికి దృష్టి కేంద్రీకరించి ఎక్కువ వలసిందిగా శ్రీ చవాన్ కోరారు ఇన్సూరెన్స్ ఆర్థికరణ లక్ష్యం. అపకతపకరణ లోపలగించి. సమస్యలన్న

గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రోత్సాహం

నెల్లూరులో మంత్రి శ్రీ దేవానందరావు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 25— రాష్ట్రంలో గ్రంథాలయాలను అభివృద్ధిపర్చడానికి ప్రభుత్వం సాధ్యమైనన్ని విధానాలను అలోచిస్తున్నట్లు రాష్ట్ర బీరిజం మంత్రి శ్రీ దేవానందరావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

వర్తమాన సమాజం టౌన్ హాలులో ఏర్పాటు చేసిన అమూల్యమైన పుస్తకాల ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేస్తూ అలా అన్నారు

మనోధరులు బాలికల ప్రయోజనాల కోసం పురాతనమైన పుస్తకాలను సదివి పిస్తున్నందుకు వర్తమాన సమాజం కృషిని ఆయన కొనియాడారు

తెలుగు సంస్కృతం, కన్నడ భాషలలో 1800 నుంచి 1930 వ సంవత్సరం మధ్య కాలంలో వెలువడిన తొలి ప్రచురణలతో సహా వెయ్యి పుస్తకాలు ఈ ప్రదర్శనలో వున్నాయి

జిల్లాలో ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు విద్యాసంస్థల పోషకుడు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి చిత్రపటాన్ని ఆవిష్కరించారు

ప్రభుత్వ గ్రంథాలయాల డైరెక్టరు శ్రీ జి మనోహరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక సహాయ పథకం క్రింద అత్యంత పురాతనమైన గ్రంథాల పరిరక్షణకు నిధులు సమకూర్చడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదనన్నారు.

వర్తమాన సమాజం కార్యదర్శి శ్రీ పి గోపాలకృష్ణ మంత్రికి స్వాగత ఎత్తరం సమర్పించారు శ్రీ కె. పురుషోత్తం వందన సమర్పణ కావించారు.

తొలుత మంత్రి శ్రీ దేవానందరావు ఇక్కడకు 22 కిలోమీటర్ల దూరానగల కృష్ణపట్టణం రేవును సందర్శించారు శ్రీ ఆనం వెంకటరెడ్డి, శ్రీ నానాదాస్ వెంటవున్నారు.

26 పంచాయతీలలో పన్నులు పూర్తిగా వసూలు

1972-73 లో రావూర్ సమితిలో మొత్తం 26 పంచాయతీలలో పన్నులు పూర్తిగా వసూలు అయినాయి.

ఈ విషయంలో ఇటీవల సమితి అభివృద్ధి కార్యక్రమాల సమితిలో పెట్టక్కినాయి.

సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీ ఓబయ్య హాజరైనారు.

నెల్లూరు స్టేషన్ వద్ద ఫిష్ ప్లేట్లు తొలగింపు

నెల్లూరు, ఫిబ్రవరి 25—నెల్లూరు స్టేషన్‌కు ఉత్తర దిశన మూడు బోల్టు ఫిష్‌ప్లేట్స్, బోల్టులు నిన్న తొలగించబడినట్టు కనుగొన్నారు.

రైల్వే అధికారులు సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం సివిల్ పోలీసులు స్థానిక దుకాణం నుంచి రైల్వేకు చెందిన సొత్తును స్వాధీనం చేసుకొన్నారు

పోలీసులు రైలు మార్గానికి కాపలా కాస్తున్నారు.

అసిస్టెంట్ సివిల్ సర్జన్ల సంఘం జనరల్ కౌన్సిల్ వాయిదా

విజయవాడ ఫిబ్రవరి 25— న్యాయపరమైన కోర్కెల సాధనకై 54 రోజులుగా సమ్మె సాగిస్తున్న జూనియర్ డాక్టర్ల ఎట్ ఆంధ్ర అసిస్టెంట్ సివిల్ సర్జన్ల సంఘానికి పూర్తి సానుభూతి వున్నదని సంఘం కార్యదర్శి శ్రీ పెద్దల్ల మధుసూదనరావు ప్రకటన చేశారు

మార్చి రెండు, మూడు తేదీలలో విజయవాడలో జరుగనున్న సంఘం సభ్యుల సమావేశం జూనియర్ డాక్టర్ల సమ్మెపై ఎర్పడిన పరిస్థితులద్యన్యా మార్చి 9, 10వ తేదీలకు వాయిదావేసినట్టుకూడా ఆయన తన ప్రకటనలో తెలియజేశారు.

బరంపురంలో స్వాతంత్ర్య యోధుని కాలధర్మం

బరంపురం ఫిబ్రవరి 25— ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తామ్రపత్ర గ్రహీత, వృద్ధ కాంగ్రెసువాది శ్రీ జన్నెల కృష్ణమూర్తి తన 68 వ ఏట 15 వ తేదిన ఇక్కడ కాలధర్మం చెందారు.

ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు.

శ్రీ కృష్ణమూర్తి 1920 30, 32వసంవత్సరాలలో స్వాతంత్ర్యోద్యమ పోరాటాలలో జైలుకు వెళ్ళివచ్చారు.

అల్లూరి సీతారామరాజు షూటింగ్

విజయవాడ, ఫిబ్రవరి 25— విద్యాలయ పిల్లల్చువారి "అల్లూరి సీతారామరాజు" చిత్రం పోడోలో షూటింగ్ రేపు ఇక్కడ మునిసిపల్ స్టేడియంలో మధ్యాహ్నం రెండు గంటలకు జరుగుతుందని, దాదాపు హీరో కృష్ణ పాల్గొంటారని తాత్కాలిక అధ్యక్షులు ఆర్గనైజర్స్‌వారు తెలియజేశారు.

వచ్చేనెల 19 న హైదరాబాద్‌లోదర్నా

రాష్ట్ర సర్వే ఉద్యోగుల నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 25— ఆంధ్రప్రదేశ్ సర్వే ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశం శ్రీ పి. ఆంజనేయులు అధ్యక్షతన నిన్న ఇక్కడ జరిగింది

సెటిల్‌మెంటు, సర్వే, ల్యాండ్ రికార్డు శాఖలో ఎనిమిదేళ్లుగా సర్వే ఉద్యోగుల కోర్కెలను సకాలంలో పరిష్కరించి ఉద్యోగులలో అసంతృప్తిని తొలగించడంలో జాప్యం చేస్తున్న ప్రభుత్వపు నిర్లక్ష్య వైఖరిని కార్యవర్గం తీవ్రంగా విమర్శించింది

ఉద్యోగ సంఘాలకు, ట్రాన్స్‌ఫర్లకు, ప్రమోషన్లకు నాన్ గెజిటెడ్ ఉద్యోగులందరికీ రెవిన్యూ జిల్లాయే శాశ్వత యూనిటుగా గుర్తించాలని, ప్రస్తుతం తాత్కాలికంగా వున్న పర్వ పాట్లను రద్దుచేయవలసిన అవసరతకలుగావున్న పే స్కేలు అయిన వారికి ఉద్యోగాల నివ్వవలసినవి. నాన్ మెట్రిక్యులేట్ల సర్వేసు మ క్రమబద్ధం చేయవలసిన, విస్తీర్ణ ప్రమాణాల మేరకు జీతం గ్రాడేయిషన్ పద్ధతికి వ్యవస్థీకరించి పూర్తి జీతం ఇవ్వవలసిన. ఆంధ్ర తెలంగాణా సర్వేశాఖలు విలీనం అయిన కారణంగా ఆంధ్ర ఉద్యోగులు నష్టపోయిన 1 388 శాశ్వత పదవులను పునరుద్ధరించవలసిన జూనియర్ డ్రాఫ్ట్ మెన్‌లకు 159 పేస్ పెక్షన్ హెడ్ పదవులను ఏర్పాటుచేయవలసిన, తాత్కాలిక పదవులను కూడ లెక్కలోకి తీసికొని ప్రస్తుత సెలక్షన్ గ్రేడ్ కేడర్ సంఖ్యను సవరించవలసిన, డిపార్టుమెంటల్ పరీక్షలలో నిమిత్తం లేకుండా ఇంక్రిమెంటును గ్రాడేయవలసిన ఏజన్సీ ప్రాంతాలలో ఎనిమిదేళ్ల వారికి ఐకాను ఎఫ్ టి ఎ. కిట్ అలవెన్సులను గ్రాడేయవలసిన సర్వే ఉద్యోగులు ఆందోళన చేస్తున్నారు.

తమ కోర్కెలను పరిష్కరించడంలో ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీనమైన వైఖరిలో మార్పు తీసుకురావడానికి రెండవ దశగా హైదరాబాద్‌లో విధానాలయం ఎదుట వచ్చేనెల 19వ తేదీన "సామూహికధర్నా" జరపవలసినని వీరు నిర్ణయించారు.

ముఖ్యమంత్రి నివాసానికి పదునాలు ఊరేగింపుగా వెళ్ళవలసిన కూడా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది

కొయ్యలగూడెం సమితిలో రోడ్లకు కేటాయింపులు

కొయ్యలగూడెం, ఫిబ్రవరి25— ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం సమితి స్థాయి సంఘ సమావేశాలు సమితి ప్రసిడెంటు శ్రీ బోల్నాటి సూర్యనారాయణ రావు అధ్యక్షతన జరిగాయి. ఇన్‌చార్జి బి. డి. ఓ. శ్రీ జి. సూర్యనారాయణమూర్తి అజెండాను సమర్పించారు.

సమితి గ్రామీణ రోడ్లకు రు. 51 వేలను కాంట్రాక్ట్ చేశారు.

317 జిల్లా రోటరీ గవర్నరుగా ఎన్నికైన డాక్టర్ బి. వేణుగోపాలరావు (కర్నూలు)

పాలకొల్లు బట్టలు, నూలు వర్తక సంఘం

నూతన కార్యవర్గం ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పాలకొల్లు, ఫిబ్రవరి 25—స్థానిక బట్టలు, నూలు వర్తక సంఘం 27 వ వార్షికోత్సవం మునిసిపల్ కమిషనర్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. సుబ్బారావు అధ్యక్షతన మొన్న జరిగినది. ఈక్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ బొండాడ వెంకటరాజు గుప్త, గౌరవ కార్యదర్శి శ్రీ ఎ మామిళ్ళయ్య, సహాయ కార్యదర్శి శ్రీ కె సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు: శ్రీ పొలాసగ గరాజు కోశాధికారి: శ్రీ ఎస్ ఎస్. జగన్మోహనరావు. మరి 14 మంది కార్యవర్గం సభ్యులు

రాష్ట్రంలో డీజెల్ ఆయిల్‌కు తీవ్రకొరత

లారీ యజమానుల సంఘం అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 25 — ఆంధ్రప్రదేశ్‌లో డీజెల్ ఆయిల్‌కు తీవ్రకొరత ఏర్పడిందని, ఇది ఇలాగే కొనసాగితే, లారీ రవాణా నిలిచిపోయే ప్రమాదం వున్నదని ఆంధ్రప్రదేశ్ లారీ యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ పెనమకూరు కేశవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు

మద్రాసు, విశాఖపట్నాలలో తగినన్నిల్వలు వున్నట్టు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అధికారులు పేర్కొన్నారని, అయితే దాని రవాణా పెద్ద సమస్యయి కూర్చున్నదని, అందువల్ల ఈ సమస్య పరిష్కారానికి ప్రాముఖ్యం యిచ్చి, వ్యాగన్లు సరఫరా చేయవలసిందిగా రైల్వేమంత్రికి శ్రీ కేశవరావు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు 125 కోట్లు

నెల్లూరు సభలో కోస్తా ఆంధ్ర ప్రణాళికా సంఘం అధ్యక్షుని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 25— అభివృద్ధికార్యక్రమాలకు అయిదవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో 125 కోట్ల రూపాయలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నదని కోస్తా ఆంధ్ర ప్రణాళిక అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ రేపాల దశరథరామిరెడ్డి నిన్న చెప్పారు

ఇక్కడ జిల్లా పరిషత్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు. ఆ మొత్తంలో ఎదిశాతం రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందని ఆయన చెప్పారు. కనీస అవసరాల కార్యక్రమం క్రింద 175 కోట్ల రూపాయలు. ఇరిగేషన్, విద్యుత్ ఉత్పత్తి అభివృద్ధికి 650 కోట్ల రూపాయలు కేంద్రమంచి లభిస్తాయని భావిస్తున్నట్టు ఆయన చెప్పారు.

ఇదిగాక అయిదవ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి విద్యుత్ పథకం క్రింద కేంద్రం నుంచి చెప్పుకోదగిన ప్రత్యేక గ్రాంటు లభిస్తాయని భావిస్తున్నట్టు శ్రీ రెడ్డి చెప్పారు.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి సాధనకు లక్ష్యమయ్యే అన్ని పనులను సక్రమంగా ఉంటూగెంగుండంలో సహకరించవలసిందని ప్రజాప్రతినిధులను, అధికారులను ఆయన కోరారు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చౌక్కారావు ప్రసంగిస్తూ. వివిధ స్థాయిలలో అసమానతలు తొలగించడం, కనీస ప్రాథమిక అవసరాలు కల్పించడం ద్వారా సామాన్య మానవుని పరిస్థితి మెరుగుపరచాలన్న దీక్షితో ప్రభుత్వం వుందని చెప్పారు ఆలోచన దృక్పథంతో, సేవా భావంతో, సర్వతోముఖాభివృద్ధి సాధనకు పథకాలను కృషిచేయాలని ఆయన అన్ని తరగతుల ప్రజలను ఉద్బోధించారు.

పథకం జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ మేడపాటి గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

ఆనం సభ్యులు శ్రీయుతులు ఎం. నానాదాస్, పి. వెంకటరామయ్య, ఎస్. వెంకటరత్నం నాయుడు, సమితి అధ్యక్షులు శ్రీయుతులు ఎస్. తంగిరాలశేఖరరెడ్డి, ఆర్. దశరథరామిరెడ్డి, బి. పేరారెడ్డి, ఎం. బాల కృష్ణారెడ్డి, లక్ష్మి పద్మశ్రీల సంఘ కార్యదర్శి శ్రీ బి కృష్ణారెడ్డి, శ్రీమతి రేపాల దనమయంతీదేవి సభలో ప్రసంగించారు.

టూరిజం, గ్రంథాలయాల శాఖ మంత్రి దొరస్వామి సిహెచ్. దేవానందరావు మాట్లాడుతూ. అయిదవ ప్రణాళిక జయప్రదంగా అమలుజరపడంలో సహకరించవలసిందని అన్నివర్గాలకు ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

సమావేశంలో పాల్గొన్న వారిలో జిల్లా కలెక్టర్ శ్రీ కె ఓబయ్య, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ కమాలుద్దీన్, ఉపాధ్యక్షులు, జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ కూడా వున్నారు

బనగానపల్లి బ్యాంకి దోపిడి కేసు

దర్యాప్తుకు స్టూవరుపురం నెరసుల ఆటంకం

విజయవాడ, ఫిబ్రవరి 25— బనగానపల్లి బ్యాంకి దోపిడి కేసులలో దర్యాప్తు జరుపుతున్న రెవిన్యూ అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్, అయన పోలీసు బలగానికి స్టూవర్టుపురం సెటిల్మెంట్ నేరస్థుల ఆటంకం కలిగించినట్లు గుంటూరు పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ తనకు తెలియవచ్చారని శ్రీ ప్రకాశ్ కోటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ నెల 10 వ తేదీన న్యూకాలని అవినారాయణపురంకు చెందిన 50 మంది ఎరుకలు, సెటిల్మెంట్‌కు చెందిన మాజీనేరస్థులు, పద్మనాభం పేటకు చెందిన 21 నేత కుటుంబాలపై దాడిచేసి పదివేల రూపాయలు విలువచేసే ఆస్తి ధ్వంసం చేయగా, అపహరించవచ్చిన చీరలని శ్రీ కోటయ్య పేర్కొన్నారు

ఈ దురాగతానికి గురైన కుటుంబాలు భయంతో సమీప గ్రామాలకు వలసపోయినట్లు కూడా అయన వివరించారు.

తడికలపూడి గ్రామంలో నిధులాల అధికారుల దాడులు

హైదరాబాద్, ఫిబ్రవరి 25 — నిధులాల అధికారులు పశ్చిమగోదావరిజిల్లా తడికలపూడి గ్రామంలో ఏకకాలంలో రైడ్ చేసి మిల్లులపై దాడి జరిపి 7 500 రూపాయల విలువచేసే ధాన్యం, నియ్యం, నూకలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీలర్ శ్రీ బి. అంజయ్యను అరెస్టుచేసి, అయనపై కేసు పెట్టారు.

తిరుపతి సమీప గ్రామం యువకుల ఆదర్శం

విజయవాడ, ఫిబ్రవరి 25— ఏడు వరకి 15 రోజుల మీటర్ల దూరాన గల కమ్మపల్లి ఎంచాయతీ కొండు పరకాలవ గ్రామంలో 20 మంది యువకులు ప్రభుత్వం సహాయం లేకుండా తమ గ్రామానికి కాపలసిన ఎర్పాట్లు చేసికొని ఆదర్శప్రాయులైనారు.

ఆ గ్రామంలో ఎట్టుమని 150 మంది జనాభా లేదు మొత్తం 20 ఇళ్లు వున్నాయి అయితే ఇతర గ్రామాల వలెనే ఆ గ్రామానికి త్రాగేందుకు నీరు, పిల్లలకు వారశాల అ పూరికి రోడ్డు కూడా లేవు అయితే యువకుల ఆదర్శనీయమైన కృషితో ఇవన్నీ లభించాయి.

కుటుంబానికి 25 రూపాయల నుంచి 200 రూపాయల వంతున విరాళాలు వసూలు చేసి మొత్తం 5000 రూపాయలు సమకూర్చారు ఎలక్ట్రిక్ మోటారు గోడాలు కొని ఊరికి మంచినీటినదు గాయం తెప్పారు. ఈ రోజు ప్రతిఇంటికి మంచినీటి ఎంపవుంది

వెయ్యి రూపాయల వ్యయంతో యువకులు పాఠశాలకు షెడు నిర్మించారు అంతేగాక మెయిన్ రోడ్డును కలుపుతూ రెండు ఫర్లాంగుల రోడ్డు కూడా వేశారు

అధ్యక్షుడు ఈ యువకులు ప్రజలలో చైతన్యంకోసం పాటకాలు వెప్పూవుంటారు. యువకులకు కృషి ఇతర గ్రామాలకు, యువకులకు ఆదర్శప్రాయం.

సరసరావుపేటలో సాగర్ ఆయకట్టు రైతు మహాసభలు

సరసరావుపేట, ఫిబ్రవరి 25—నాగార్జునసాగర్ కుడికాల్వ ఆయకట్టుదార్ల మహాసభలు వచ్చే నెల ఎనిమిది తొమ్మిది తేదీలలో ఇక్కడ జరుగుతాయని. పరిషత్ కేంద్ర వార్డుమెంబరు వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య. రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు పసుమాలు వెంకటరావు, బాపిరెడ్డి కృష్ణమూర్తి యాదవులు, లతిత సుబ్బారావు పాల్గొంటారని సంఘం కార్యదర్శి శ్రీ ఎం. వి. చౌదరి తెలియచేశారు.

పది లక్షల వ్యయంతో నెల్లూరులో బస్సుస్టాండు

రాష్ట్ర మంత్రి శ్రీ చౌక్కారావుచే శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఫిబ్రవరి 25—రాష్ట్రంలోని బస్సు రూట్లలో ఇంతవరకు 50 శాతం రూట్లను మాత్రమే జాతీయం చేయడం జరిగింది. అయిదవ ప్రణాళికాకాలంలో ఎలా రాష్ట్రంలోని అన్ని రూట్లను జాతీయంచేయాలని ప్రభుత్వం సంకల్పించిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ జె చౌక్కారావు చెప్పారు

నిన్న ఇక్కడ పది లక్షల రూపాయల వ్యయంతో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిర్మిస్తున్న బస్సుస్టాండు డిపోలకు శంకుస్థాపనచేస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు

రాష్ట్రంలోని ప్రయాణీకులకు పెద్దవుతున్న సౌకర్యాలు కల్పించడానికి అయిదవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 58 కోట్లు రూపాయలు వ్యయం కాగల బృహత్తర పథకాన్ని రవాణా సంస్థ రూపొందించిందని కూడా మంత్రి చెప్పారు

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ మహ్మద్ కమాలుద్దీన్ పథకం అధ్యక్షత వహించారు 33 బస్సులతో ప్రారంభించి. రోడ్డు రవాణా సంస్థ ప్రస్తుతం 3 000 బస్సులను నడుపుతున్నదని ఆయన చెప్పారు ప్రయాణీకులకు సాధ్యమైన మేరకు కొత్త రూట్లు కల్పించడానికి సాధ్యమైన అన్ని చర్యలను సంస్థ తీసుకుంటున్నదని ఆయన తెలియజేశారు

తొలుత సంస జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్ స్వాగతం చెబుతూ కార్పొరేషన్ అయిదవ ప్రణాళికా కాలంలో చేపట్టదలచిన కార్యక్రమాన్ని క్లుప్తంగా వివరించారు అయిదవ ప్రణాళికా కాలంలో బస్సు పెట్టదలచిన 58 కోట్లరూపాయలలో. 4000 కొత్త బస్సులు కొనుగోలుకు 46 కోట్ల రూపాయలు వ్యయం చేయదలిచామని, డిపోలు, బస్సు స్టాండులు, వర్క్‌షాపులు, అనుబంధ పారిశ్రామిక వాటికలనిర్మాణం చేపట్టడంద్వారా 12 కోట్ల రూపాయలు వ్యయంచేసి ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించదలచినట్లు ఆయన వివరించారు. అయిదవ ప్రణాళికా కాలంలో ప్రతి జిల్లా కేంద్రంలోను, తాలూకాలలోని పెద్ద పట్టణాలలోను ఆధునిక సౌకర్యాలతల బస్సుస్టాండులను ఏర్పాటుచేయడం కార్పొరేషన్ లక్ష్యమని శ్రీ అజిత్‌సింగ్ చెప్పారు.

హైదరాబాద్‌కు డీలక్స్ బస్సు

నెల్లూరునుంచి హైదరాబాద్‌కు నెల్లూరునుంచి మద్రాసుకు త్వరలో సూపర్ డీలక్స్ సర్వీసు పారంభించాలన్న ప్రతిపాదన వున్నదని జనరల్ మేనేజర్ వెల్లడించారు

కోస్తా ఆంధ్ర ప్రణాళిక, అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ రేపాల దశరథరామిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.కార్పొరేషన్ విస్తరణ పథకం క్రింద కోస్తా ఆంధ్రలో దాదాపు 28వేల పందికి ఉపాధి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

రవాణాశాఖ కమిషనర్ శ్రీ టి పి నీతా పతి కూడా సభలో ప్రసంగించారు. డివిజనల్ మేనేజర్ శ్రీ మల్లన్న వందన సమర్పణ చేశారు సభకు హాజరైనవారిలో కలెక్టర్ శ్రీ కె ఓబయ్య, జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి ప్రభృతులు వున్నారు.

లారీ, బస్సు యజమానులకు శ్రీ చౌక్కారావు విజ్ఞప్తి

పెట్రోలు, ఇతర నిత్యావసర వస్తువులు బ్లాక్ మార్కెట్టులో అమ్మడానికి ఇతర ప్రాంతాలకు రవాణా చేయకూడదని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి శ్రీ చౌక్కారావు నిన్న లారీ, బస్సు యజమానులకు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ జిల్లా పరిషత్ హాలులో నిన్న జరిగిన యజమానుల సమావేశంలో మాట్లాడుతూ ఈ విషయం చెప్పారు పెట్రోలు బ్లాక్ మార్కెట్టులో కొనవద్దని ఆయన సలహా యిచ్చారు. వస్తువుల తగ్గింపమని, చార్జీలు పెంచమని కోరివద్దన్నారు. పోలీసులు, ఇతర అధికారులవల్ల కలుగుతున్న ఇబ్బందులనివిషయం ప్రస్తావించి. వినిపించలు సవరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని. ఇందుకు ఒక కమిటీని నియమి చడం జరిగిందని మంత్రి చెప్పారు ఆ నివేదిక అందగానే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. వాహనాలను లోటుపాట్లను జాగ్రత్తగా వుంచాలని ఆయన సలహా యిచ్చారు.

వికలాంగులైన అపరేటర్లకుగాని, నిరుద్యోగులకుగాని అవసరమైన లారీ పర్మిట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అంతిరాష్ట్ర పర్మిట్లపై ఒకేరోట ఎన్నుపేసే విషయం గురించి ఇతర రాష్ట్రాలతో సంప్రతింపులు జరుపుతున్నామని మంత్రి చెప్పారు

రాష్ట్రంలో మంచి రోడ్లు వేయడానికి నిర్వహణకు ఎక్కువ నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరినట్లు ఆయన తెలియజేశారు.

లారీ బస్సు యజమానుల ఇబ్బందుల పట్ల సానుభూతి చూపించినందుకు మంత్రిని ప్రాంతీయ అభివృద్ధి సమితి అధ్యక్షుడు శ్రీ దశరథ రామిరెడ్డి అభినందించారు.

బస్సు యజమానుల సంఘ అధ్యక్షుడు శ్రీ కటారి వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు

బస్సు యజమానుల తరపున శ్రీ కె. భాస్కరరెడ్డి, లారీ యజమానుల తరపున శ్రీ ఎం. సుందరాచారి మంత్రికి విడి విడిగా వినతి పత్రాలను సమర్పించారు. వాహనాల ప్రాతిపదికపై పైన్లు వసూలు చేయాలని వారు కోరారు. మోటారు పిడి భాగాలను అత్యవసర వస్తువుల తరగతిలో చేర్చాలని వారు కోరారు

జిల్లా ఆటల పోటీలు

జిల్లా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి నిన్న ఇక్కడ పోలీసు పెరేడ్ గ్రౌండ్సులో జరిగిన సభలో మంత్రి శ్రీ చౌక్కారావు బహుమతులు వంచిపెట్టారు.

ఈ ఉత్సవ సభకు కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య అధ్యక్షత వహించారు కొత్తా ఆంధ్ర అభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ రేపాల దశరథరామిరెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ ఎస్. సూర్యనారాయణమూర్తి సభలో ప్రసంగించారు.

జిల్లా ఆటల పోటీల వార్తావాలకు గత 21 వ తేదిన పోలీసు మైదానంలో శ్రీ బి పుల్లన్న ప్రారంభోత్సవం చేశారు సభకు జిల్లా పరిషత్ చైర్మన్ అధ్యక్షత వహించారు.

రామచంద్రపురం తాలూకా టీచర్స్‌గిల్డుకొత్తకార్యవర్గం

రామచంద్రపురం, ఫిబ్రవరి 25 — తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా టీచర్స్‌గిల్డు మహాసభ ఇక్కడ. శ్రీ పెద్దాపురి పట్రంలో ఇటీవల జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ ఎస్. బి. పి. పి. రెడ్డి సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగినది

వేలంగి హైస్కూల్ హెడ్మాస్టరు శ్రీనివాసమాటి సూర్యనారాయణ స్వాగతం ఎలికారు శ్రీ సత్యనారాయణరావు స్వాగత, పనలి ఎత్తాలను సమర్పించారు.

డిటెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టడానికి కృషి చేయవలసినదిగా తీరు కోరారు.

గిలుతుతి ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. ఎస్ కృష్ణమూర్తి అధ్యక్షులు. శ్రీ ఎం. సుబ్బారాయుడు శ్రీ పి. భాస్కరరావు ఉపాధ్యక్షులు. శ్రీ పి. వెంకట్రావు కార్యదర్శి. శ్రీ ఎ దానికి సహ కార్యదర్శి.

ఎస్. ఆర్. ఆర్. కాలేజి టీచర్ల ఖండన

విజయవాడ, ఫిబ్రవరి 25— తీవ్రవరం డి. ఎస్ ఆర్. కాలేజి లెక్చరర్ శ్రీ మాణిక్యాలరావుపై జరిగిన అఘాయిత్యాన్ని ఖండిస్తూ. ఇలాంటి చర్యలు విద్యాలయాలలో అత్యహత్యా పరిస్థితి పెంచుతాయని పేర్కొంటూ, స్థానిక ఎస్. ఆర్. ఆర్. కాలేజి టీచర్ల సంఘం తీర్మానించినట్టు కార్యదర్శి శ్రీ తాళ్లి తెలియజేశారు.

విద్యా సంస్థలలో రాజకీయాలగురించి ఆత్మవిమర్శ

సందిగామ కళాశాలలో శ్రీ రామచంద్రారెడ్డి హితవు

సందిగామ, ఫిబ్రవరి 25— విద్యావిధానంలో పదే పదే మార్పులు చేయడం సంచిది కాదని, విద్యా సంస్థలలో రాజకీయాల గురించి ఆత్మవిమర్శ చేసుకోవలసిన రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి కృష్ణాజిల్లా సందిగామ ఎస్. టి. రామారావు కళాశాల సాంస్కృతికోత్సవాల సందర్భంగా మొన్న జరిగిన సభలో హితవు పలికారు.

విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ బాధ్యతలను సక్రమంగా అర్థం చేసుకోవలసిన, విద్యాప్రమాణాలను క్రమబద్ధంగా నిర్వహించవలసిన ఆయన హితవుపలికారు.

రాష్ట్ర పి. డబ్ల్యు. డి. శాఖ మంత్రి శ్రీ తనుమోలు వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ ముఖ్యమని, నిరుద్యోగ సమస్య నివారణకు పారిశ్రామిక అభివృద్ధి జరగవలసినని, నాంతేతిక నిపుణులను రూపొందించవలసినని పేర్కొన్నారు.

సభకు స్కాందిసివిదూలో మాజీ భారత రాయబారి శ్రీ ఎస్. వి. రావు అధ్యక్షత వహించారు.

కాలేజి కమిటీ ప్రెసిడెంటు శ్రీ అడ్డుమిల్లి సూర్యనారాయణరావు తొలుత స్వాగతం ఎలికారు ప్రిన్సిపాల్ శ్రీ దాసరి కృష్ణయ్య నివేదికను సమర్పించారు.

కళాశాల సాంస్కృతికోత్సవాలు మూడు రోజులపాటు జరిగాయి మొదటిరోజు సభకు కృష్ణాజిల్లా అసిస్టెంటు కలెక్టరు శ్రీ ఎస్ బెనర్జీ అధ్యక్షత వహించారు కాలేజికమిటీ కార్యదర్శి శ్రీ జె. కాశయ్య స్వాగతం ఎలికారు. ముఖ్యఅతిథులుగా పర్వశ్రీ ఎ. ఎస్. అవధాని, కె శేషవరావు, వి. వి. నరసింహారావు ప్రభృతులు పాల్గొన్నారు.

రెండవరోజున జరిగిన సాహిత్యగోష్ఠిలో శ్రీయుతులు కొర్లపాటి శ్రీరామమూర్తి, డాక్టర్ ప్రసాదాయకులపతి బృందావనం రంగారావాద్యులు, తొమ్మల సూర్యనారాయణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు. కాలేజి కమిటి కోశాధికారి శ్రీ కొంకిపర్తి వంకటేశ్వరరావు స్వాగతం పలికారు విద్యాన్ గిరికపాటి వెంకటేశ్వర్లు అతిథులను పరిచయం చేశారు.

మూడవరోజు జరిగిన సభలో కృష్ణాజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కోనసీమ అధ్యక్షులు శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి వనంగ రాగేశ్వరావు ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ ఎస్ వి. రావు పట్టభద్రులకు సన్మానం ప్రదానం చేశారు. హాస్యస్రవంతి కార్యదర్శి [illegible] ముదలగునవి [illegible] 10.5. [illegible] శనివారము మధ్యాహ్నం గం॥ 2-00 లగాయతు తదితర దినములలో జరిగిన రంగములో చేలము పేయబడును. చేలము వరకుల తదితర వివరములు కావలసిన వారు ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవలయును.

(సం) సి. ఎస్. రాజశేఖరన్.
కాడేవల్లిగూడెం కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు.
ది 22-2-1974

శివరాత్రినాడు ఇరువురు బాలుర దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు ఫిబ్రవరి 25—ప్రకాశం

గ్రామ పంచాయతీ కార్యాలయం, ఆకివీడు
టెండరు / సేలు నోటీసు

Roc. No 142/74-B తే. 21-2-1974

ఎత్తిపు గోదావరి జిల్లా ఆకివీడు గ్రామ పంచాయతీ ఎరియాలో 1974-75 సంవత్సరములకు ఈ దిగువ వాటియందు దుకాణములు వసూలుచేసుకొను హక్కును తి 7-3-74వ తేదీ మధ్యాహ్నం 2-00 గంటల నుండి బహిరంగ వేలము మరియు సాహసులు వ్రాయుట చేయుటకు టెండరు తి 7-3-74వ తేదీ ఉదయం 11-00 గంటల వరకు స్వీకరించబడును పదరు అయిదుమందులు ఎదుటగా చూసిన చోటనుల చెల్లించవలెను.

వ.నెం.	వివరము	ధరావతు
1	వారపు సంతలో దుకాణములు వసూలు చేసుకొను హక్కు	రు. 500-00
2.	డెలీ మార్కెటునందు దుకాణములు వసూలు చేసుకొనుహక్కు	500-00
3.	కాట్లు స్టాండునందు దుకాణములు వసూలు చేసుకొనుహక్కు	200-00
4.	స్లాటరు హౌసునందు దుకాణములు వసూలు చేసుకొనుహక్కు	100-00
5.	ఆకివీడు పంచాయతీ లైబ్రరికి 1-4-73 నుండి తెప్పించిన న్యూస్ పేపర్లు, మాగజైన్లు వగైరా	10-00
6	ఆకివీడు కంపోస్టు యార్డులోని ఎరువు	10-00
7.	1974-75 సంవత్సరంకు పంచాయతీ ఎడ్లబండ్లకు కాపలసిన పొదుపు పట్టీయిచ్చుట	50-00
8.	1974-75 సంవత్సరంకు వీధి దీపములు వెలిగించుటకు కావలసిన తిల్లరికిరసాయిలు పట్టీయిచ్చుట	25-00

ఆకివీడు.
తి 21-2-74

(సం) ఆర్. కృష్ణంరాజు,
కార్యనిర్వహణాధికారి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగు డిపార్టుమెంటు
విశాఖపట్నం సర్కిలు.

నెం: 1420 / 66 / డి బి - డి 4 / ది. 11-2-74

(టెండరునోటీసు నెంబరు 1420 /66 / డి బి-డి 4 / ది. 31-12-73 నకు ఎమండుమెంటు)

పనిపేరు :— "విజయనగరం మంచినీటి సరఫరా అభివృద్ధి పథకము క్రింద (పేజీ-1) రెండు 10'-0" అడుగుల లోపల వ్యాసము గల 13'-0" అడుగుల ఎంబెడ్ వ్యాసము గల ఇన్‌ఫిల్ట్రేషను బావులు కట్టించుటకున్నూ. మరియు ఇన్‌ఫిల్ట్రేషను బావుల మధ్యన 300' అడుగుల పొడవుగల ఇన్‌ఫిల్ట్రేషను గ్యాలరీ వేయుటకున్నూ మరియు ఇన్‌ఫిల్ట్రేషను కమ్ కలెక్టింగు వెల్ మంచి చెరకు వెల్ కమ్ ఎంపు హౌసు వరకు 6½ అడుగుల పొడవు గల్గిన అర్. సి. సి. కనెక్టింగు పైపు వేయుటకున్నూ."

పైన పేర్కొనబడిన ఎని-తాలూకు టెండరు నోటీసు నెం. 1420/66/డి-డి4 Dt 11-12-73 నందలి ఈ ఆఫీసుయొక్క ఎనుండ్‌మెంట్ నోటీసు నెం. 1420/66/డిబి-డి4 / Dt 18-1-74 ఈ క్రింది విధముగా పేర్కొనబడిన మార్పులు జరిగినవి

1. టెండర్లు చేరుటకు ఆఖరుతేదీ—	15-3-74 చేదీన 3-30 వరకు తీసుకొనండి అదే రోజున 4-00 గంటలకు తెరువబడును
2. టెండరు షెడ్యూలు అమ్మకమునకు టెండరుదారులు స్వీకరించు కడవటితేది.	12-3-74

(సం) వి. వి. ఆర్. శంకర్,
మానరింపెండింగ్ ఇంజనీరు,
పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ సర్కిలు,
విశాఖపట్నం-3.

ప్రశస్తంగా పనిచేయటానికి
ప్రథమ స్థానం పొందినది
ఎన్నుకొండి
టెక్స్‌మో



TEXMO
మోటార్ పంపుసెట్లు
మోనోబ్లాక్ సెట్లు
టెక్స్‌మో ఇండస్ట్రీస్
జ్ఞానాంబికా మిల్స్ పోస్టు, కోయంబత్తూరు-641029
బ్రాంచి ఆఫీసు: 4-3-129, హార్స్ స్ట్రీట్, సికింద్రాబాద్-500003

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రీ టెండరు నోటీసు

1974-75 సంవత్సరమునకు (అనగా 1-4-1974 నుండి 31-3-1975 వరకు) కృష్ణా జిల్లా, బుద్ధవరం, పీడు మిక్సింగు స్టాండు, గుడ్లవల్లేరు పీడ్ మిక్సింగు స్టాండు, పీరవరి ఫ్యాక్టరీ గన్నవరం, పెనమలూరు బ్యాంకు గన్నవరం మరియు కానూరు మార్కెటింగు సెంటరు, విజయవాడకు ఈ దిగువ పదహారితదవారీ ఎవి గ్రామం సరఫరా చేయుటకు టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి

వరుస నెంబరు	వివరములు	ఇమారు పరిమితి (టన్నులలో)
1.	మొక్క జొన్నలు	1400
2	జొన్నలు	1200
3.	విడిశెనగ తక్కు	1900
4.	కర్రపెండలం పిండి	600
5	ఆయిలుతీసిన తవుడు	2600
6.	నూనె పింజి నూనె తీసినవి	1000
7.	నియ్యపు మాతలు	600
8.	పరిశుపుడు	400
9	చేపల పిండి	120
10	ఉప్పు	200
11	పరిగడ్డి	160
12.	క్రొత్తగొని సంచులు (70 cm×100 cm)	80 000 Nos

టెండరు ఫారములు వివరములతో పాటు రు 5-10 (అయిదు రూపాయల ఎదిహేను పైసలు మాత్రం) సెనియార్టరు ద్వారాగాని లేక ఆఫీసు ఎదిచేయు కాలములో ప్రాజెక్టు ఆఫీసు, పీడ్ మిక్సింగు స్టాండు, బుద్ధవరం, గన్నవరం తాలూకా, కృష్ణాజిల్లా వారికి చెల్లించి కొనవచ్చును (ప్రతి పదార్థమునకు రు. 1000/— (వెయ్యి రూపాయలు మాత్రం) డిపాజిట్ చేయవలెను టెండర్లు 22-3-74 తేదీ 4-00గంటలలోగా అపిసుకు చేరవలెను. అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు టెండర్లు తెరువబడును

ప్రాజెక్టు అధికారి,
సుబదారా మిశ్రమ కార్మాగారము బుద్ధవరం.
గన్నవరం తాలూకా. కృష్ణా జిల్లా.

ఏలేశ్వరం గ్రామ పంచాయతీ
వేలం నోటీసు

R. O. C. No. 64/74 Dated 20-2-74.

తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం గ్రామపంచాయతీ ఈ దిగువమదిహరించిన అయిటములకు గెజిట్టు నోటిఫికేషను ప్రకారం తి. 4-3-1974 వ తేదీ మధ్యాహ్నం గం 2-00 ల నుండి ఏలేశ్వరం పంచాయతీ ఆఫీసులో ఈ క్రింది సంతకము చేసిన వారిచే బహిరంగముగా వేలము వేయబడునని ఇందుమూలముగా ప్రకటించడమయినది. పాట షరతులు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

సి. నెం.	పాట వివరము	చెల్లించవలసిన ధరావత్తు
		రు.
1.	1973-74వ సంవత్సరమునకు కంపోస్టులు కొనే హక్కు	20/-
2	1973-74వ సంవత్సరమొక్క పందాయతీ లైబ్రరీలో పాత దిన, వార పత్రికలు వేలం వాడుట	20/-
3.	1973-74 సంవత్సరపు ఏరి సెంటరు కొలుకొనే హక్కు	10/-
4.	1974-75వ సంవత్సరమునకు రోజువారీ, మరియు వారపు మార్కెట్టులో దుకాణములు వసూలు చేసుకొనే హక్కు	500/
5.	1974-75వ సంవత్సరమునకు బండ్ల స్టాండులో దుకాణములు వసూలు చేసుకొనే హక్కు	100/-
6.	1974-75 వ సంవత్సరమునకు బస్ స్టాండులో దుకాణములు వసూలు చేసుకొనే హక్కు	50/-
7.	1974-75 వ సంవత్సరమునకు పంచాయతీ ఏరియాలోని పంది సెంటరు ఏరుకొనే హక్కు	50/-
8.	1974-75 వ సంవత్సరమునకు కసాయి దుకాణములు వసూలు చేసుకొనే హక్కు	100/-
9.	1974-75 వ సంవత్సరమునకు చెట్ల పలహారము అనుభవించే హక్కు	11/-

(సం) పి. వెంకటేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
ఏలేశ్వరం గ్రామ పంచాయతి.

అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ, కంచిలి
టెండరు నోటీసు

కంచిలి అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ యాధీలో జరిగిన అపిహరించిన పనులు చేయుటకు నేరు పెట్టు నీడావెసిన టెండర్లు పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి పబ్లిక్ హెల్త్, జిల్లా బోర్డు, మునిసిపాలిటీ మరియు పంచాయతీ కార్యాలయములలో రిజిష్టరు కాబడిన కంట్రాక్టర్లకు తేది 12-3-74 సాయంకాలము 3-00 గంటల వరకు అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ బైలాస్ వారిచేగాను. వారి అనుమతి పొందిన వారిచేగాను మార్కెట్టు కమిటీ కార్యాలయము వద్ద నీడావేసిన టెండర్లు తీసి కొనబడును. అదేరోజు సాయంత్రము 5-30 గంటలకు టెండర్లు తెరువబడును. అవ్వటికి హాజరైయుండు టెండరుదారులు లేక వారి ఎజంటు సమక్షమున తెరువబడును.

వరుస సంఖ్య	పని వివరము	అంచనా విలువ	బయానా	పని పూర్తి కాలము	డిపాజిట్	టెండరు ఫారం ధర
1.	అదనపు భవన నిర్మాణము మార్కెట్టు యార్డు, కంచిలి ఆవరణలో	రు. 35 500/-	6 శాతమునకు	రు. 888/-	నెలలు	రు. 15/-
2.	రైతుల విశ్రాంతి భవనము మార్కెట్టు యార్డు, కంచిలి ఆవరణలో	46 500/-	6 శాతమునకు	1163/-	నెలలు	15/-
3	వేయింగు షెడ్డు నిర్మాణము మార్కెట్టు యార్డు, కంచిలి ఆవరణలో	43 500/-	6 శాతమునకు	1088/-	నెలలు	15/-

పై అపిహరించిన పొయ్యు చేర్చిన టెండరు షెడ్యూలు తేది 1-3-74 నుండి తేది 11-3-74 వరకు అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ కంచిలి ఆఫీసు పనిచేయు దినములలో ఉదయం 11 00 గంటలనుండి సాయంత్రము 4.00 గంటలవరకు సందర్శించవచ్చును. టెండరు షెడ్యూలుకొన్న ఖరీదు ఎక్సైజ్ పన్నులలో వాటు యివ్వబడును

మిగతా వివరములకు సై కార్యాలయము పనిచేయు కాలములో తెలిసికొనవచ్చును.

(సం) కుప్పి తులసీదాసు, చైర్మన్.
(సం) పి. వి. నరసింహం, సెక్రటరీ
అగ్రికల్చరల్ మార్కెట్టు కమిటీ. కంచిలి.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao

"జెరూసలెంను అరబ్‌లకు అప్పగించితీరాలి"

లక్ష్యసాధనకు ఇస్లాందేశాలు అన్ని మార్గాలు అనుసరించగలవని లాహోర్ ప్రకటనలో వెల్లడి

లాహోర్, ఫిబ్రవరి 21— పశ్చిమ ఆసియాలో సుస్థిర శాంతిని నెలకొల్పడానికి చరిత్రాత్మకమైన జెరూసలెం నగరాన్ని అరబ్బులకు అప్పగించడం అత్యవసరమని ఇస్లాం దేశాల శిఖరాగ్ర సమితి నొక్కి వక్కాణించినట్లు స్పష్టంచేశారు.

అక్రమిత అరబ్ భూభాగాలను అరబ్బులకు అప్పగించడానికి "సాధ్యమైనన్ని మార్గాలను" అనుసరించేందుకు దీక్ష బూనారు. అంతేగాక పశ్చిమ ఆసియాలో శాంతి స్థాపనకు పాలస్తీనా ప్రజలకు వ్యూహాత్మక హక్కులను కల్పించడం 'అత్యవసరమైన ప్రాథమికమైన' షరతు అని కూడా స్పష్టంచేశారు.

ఇస్లాందేశాల శిఖరాగ్ర సమితి పాల్గొన్న 37 దేశాల నాయకులు విస్తృత "లాహోర్ ప్రకటన"ను విడుదల చేశారు. మూడు రోజులపాటు ఆ పని జరిగింది.

ఇస్లాందేశాల నాయకులు ఇలా ప్రకటించారు.

"ఎప్పటికైనా జెరూసలెం నగరంలో ఇజ్రాయిల్ తిష్ఠవేయడాన్ని లేదా ఆ నగరాన్ని వాస్తవ-అరబ్ దేశాలకి బదిలీ చేయడానికి దౌత్యరీత్యా లేదా లాంఛనపూర్వకంగా తుదుట్టుకునే ఎట్టి ఒప్పందం ఈ వ్యవహారంలో చేరకూడదని లేదా ప్రత్యేక ఏర్పాటులు గాని కల్పించకూడదు. ఇలాంటి ఏర్పాటు దేన్ని అయినా ఇస్లాం దేశాలు అంగీకరించకూడదు"

"లాహోర్ ప్రకటన"

పెట్రోలు ధరల పెరుగుదలవల్ల వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పథకాన్ని తయారు చేయాలని ఈ పథకం హాజరైన మొత్తం ఇస్లాం దేశాలు నిశ్చయించాయి.

1. పెట్రోలు ధరల పెరుగుదలవల్ల వర్తమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పథకాన్ని తయారు చేయాలని ఈ పథకం హాజరైన మొత్తం ఇస్లాం దేశాలు నిశ్చయించాయి.

2. ఇస్లాం దేశాలమధ్య ఆర్థిక సహకారం, సమైక్యతలను పెంపొందించడం.

అయితే ఈ లాహోర్ ప్రకటన కేవలం ఇస్లాం దేశాల ఎదుగుదలకే ఎక్కువగా ఉపయోగపడుతుందని విమర్శకులు అభిప్రాయపడ్డారు. ఇస్లాం దేశాల ఆర్థిక సహకారం, సమైక్యతలను పెంపొందించడం.

అయితే ఈ లాహోర్ ప్రకటన కేవలం ఇస్లాం దేశాల ఎదుగుదలకే ఎక్కువగా ఉపయోగపడుతుందని విమర్శకులు అభిప్రాయపడ్డారు. ఇస్లాం దేశాల మధ్య